ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 27, జూన్ 2024 16 పేజీలు




16వ పేజీలో...

## మాదకద్రవ్యాలు, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలి

కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు

# పోలీస్‌బాస్‌గా మార్క్ చాటుకున్న.. సిపి సునీల్‌దత్

## ఎస్‌బి, ఇంటెలిజెన్స్, టాస్క్‌ఫోర్స్ శాఖలను పటిష్టం చేసిన నేర్పరి




- కమిషనరేట్ పరిధిలో అక్రమాలకు అడ్డుకట్ట
- గంజాయి, జూదం, ఇసుక, ఆన్‌లైన్ మోసాలకు చెక్
- పోలీస్ ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకుంటున్న సీపీ సునీల్ దత్

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** కనిపించే మూడు సింహాలు చట్టానికి, న్యాయానికి, ధర్మానిక ప్రతిరూపాలైతే కనిపించని ఆ నాలుగో సింహమేరా పోలీస్... పోలీస్ స్టోరీ సినిమాలో ప్రఖ్యాత నటుడు సాయికుమార్ పలికిన ఈ డైలాగ్ ఎంత సంచలనమో చెప్పక్కరలేదు. సరిగ్గా అదే తరహాలో తాను ఖమ్మం పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న నాటి నుండే తనదైన శైలిలో అక్రమార్కుల పాలిట సింహస్వప్నమై, అసాంఘిక శక్తుల పాలిట సింగమై తప్పడు గాళ్లను ఏరిపారేస్తున్నారు ఖమ్మం సీపీ సునీల్ దత్. గత ఐదేండ్లుగా అధికార అహంకారంతో తమకు ఎదురేలేదని విర్రవీగిన మాఫియాగాళ్ల భరతం పట్టి వారి అక్రమాలను సమాజానిక చూపి, చట్టం ముందు దోషులుగా తేల్చారు. అంతేకాదు తప్పడు పనులు చేసేవారు ఎంతటి వారైనా వారికి శ్రీకృష్ణ జన్మస్థానమే శరణ్యమని చేసి చూపిస్తున్నారు.

మధ్యపేజీలో...




# తహసిల్దార్‌ల బదిలీల్లో పైరవీల జోరు

## ఇసుక క్వారీల మండలానికి బదిలీ చేయిస్తే రూ.10లక్షలటా

- -అశ్వాపురం సీటుపై కన్ను వేసిన తహసిల్దార్
- -ఓ మంత్రి అనుచరుడి సిఫార్సుతో నడుస్తున్న తంతు

**కొత్తగూడెం, ప్రభాతవార్త :** త్వరలో తహసిల్దార్‌లో బదిలీలు జరుగుతాయి అన్న ప్రచారంతో పైరవీకారులు రంగంలోకి దిగారు. ప్రధానంగా ఇసుక, మట్టి క్వారీలు ఉన్న మండలాలకు బదిలీ చేయిస్తే సదరు తహసిల్దార్‌లు పైరవీకారుడికి

2 లో..





16 లో..

## హోటళ్లు, రెస్టారెంట్లపై అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

నిబంధనలు పాటించని నిర్వహకులపై ఆగ్రహం

## గొర్రెల పథకంలో ... గోల్ మాల్

- విచారణ సంస్థలకు చేరిన జాబితా
- అక్రమార్కులపై బిగుస్తున్న ఉచ్చు .....!

మధ్యపేజీలో...

## తహసిల్దార్ల బదిలీల్లో పైరవీల జోరు

**(మొదటి పేజీ తరువాయి..)**

రూ.10లక్షల వరకు నజరానా ఇస్తున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. ఇసుక క్వారీలతో పాటు మట్టి ఇతర భూగర్భ గనుల క్వారీలు ఉన్నటువంటి మండలాల్లో గతంలో బాగా సంపాదించుకున్న తహసిల్దార్లు కొందరు ఆయా ప్రాంతంలోనే పోస్టింగులు ఇప్పించుకునేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. అదేవిధంగా ఇతర ప్రాంతాల్లో ఇది వరకు పనిచేసిన తహసిల్దార్లు కూడా ఆదాయ వనరులు ఉన్నటువంటి క్వారీలు ఉన్న మండలాలకు ఎంచుకొని అక్కడ పోస్టింగ్ ఇప్పించుకునేందుకు శాయశక్తుల ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఒక మంత్రి ప్రధాన అనుచరుడి సిఫార్సు ఆదాయ వనరులు ఉన్న ఆయా మండలాలకు తహసిల్దార్ల పోస్టింగులు వేస్తారనే ప్రచారం జరుగుతోంది. ఆ అనుచరుడిని ప్రసన్నం చేసుకునేందుకు అతను అడిగిన పైకం చెల్లించి పోస్టింగ్ వేయించుకునేందుకు సదరు తహసిల్దార్లు పదారని పొట్లు పడుతున్నారు. ఇదిలా ఉంటే అశ్వాపురం మండలం తహసిల్దార్ పోస్టు కోసం సదరు పైరవీకారుడు ద్వారా సిఫారసు ఉత్తరం కూడా అతడు పొందాడనే ప్రచారం జరుగుతుంది. అడ్డదారిలో డబ్బు సంపాదించడంలో సదరు తహసిల్దార్‌కు ఇది వరకే రికార్డు ఉందని అతనికి ఈ మండలంలో పోస్టింగ్ లభిస్తే సదరు వ్యక్తి అక్రమ సంపాదనకు అంతు ఉండదని పలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇసుక క్వారీలు మట్టి క్వారీలు ఇంకా భూగర్భ ఘనులు కలిగిన మండలాల్లో పోస్టింగ్ ఇప్పిస్తే అడిగినంత డబ్బులో పాటు తహసిల్దార్‌గా ఆ ప్రాంతంలో సదరు మంత్రి అనుచరుడు లేదా ఎమ్మెల్యే అనుచరులకు అన్ని విధాల సహకరిస్తామని కూడా సదరు తహసిల్దార్లు హామీలు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఇసుక, కంకర పుష్కలంగా లభించే అశ్వాపురం, మణుగూరు, పినపాక, చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాల తహసిల్దార్ల పోస్టింగులకు భారీ డిమాండ్ ఉంది. ఇక్కడ ఉత్తి పుణ్యానికే ఆదాయం ఇంటికి చేరుతుంది. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పట్టాలు చేయడం, ఇసుక క్వారీలు ఎక్కువగా ఉండడంతో ఇక్కడ భారీగా ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. ఈ మండలాలలో గతంలో తహసిల్దార్లుగా పనిచేసి కోట్లకు పడగలెత్తిన కొందరు ఉన్నారన్నది బహిరంగమే ...

అందుకే ఈ ప్రాంతంలో పనిచేసిన తహసిల్దార్లు ఇతర చోట్ల పనిచేయడానికి ఆసక్తి చూపరని ప్రజలు అంటున్నారు. రాజకీయ పలుకుబడి కలిగిన నేతల అనుచరులు పైరవీకారుల స్వార్థం కోసం అవినీతికి అలవాటు పడిన తహసిల్దార్లను ఆయా మండలాలకు బదిలీ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని ఈ ప్రాంత ప్రజలు హెచ్చరిస్తున్నారు.



## యువత, విద్యార్థులు యాంటీ డ్రగ్స్ సోల్జర్లుగా భాగస్వాములు కావాలి

**– డ్రగ్స్ డే సందర్భంగా ర్యాలీ ప్రారంభించి మాట్లాడిన ఎస్సై నాగులమీరా**

**చింతకాని, ప్రభాతవార్త:**

మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో విద్యార్థులు,యువత ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎస్సై షేక్ నాగులమీరా పిలుపునిచ్చారు. అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతకాని లో ఎస్సై నాగులమీరా ఆధ్వర్యంలో యువకులు,విద్యార్థులతో కలిసి నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు ... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా వినియోగం వలన యువత పై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. ఇటువంటి నిషేధిత ప్రాణాంతకమైన డ్రగ్స్ కు అలవాటు పడటం వలన ఉజ్వల భవిష్యత్తు తో దేశ పురోభివృద్ధికి దోహదపడాల్సిన యువత అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. విద్యార్థులు యువతలో చైతన్య%శ్% నింపడం రాష్ట్రంలో దేశంలో మత్తు మాదక పదార్థాల ను నిర్మూలించడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ ప్రభుత్వ సంకల్పానికి విద్యార్థులు యువత సమాజంలోని ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా అమ్మకాలను నిర్మూలించి , అరికట్టే చర్యలలో తమ వంతు బాధ్యతాయుతమైన పాత్రను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు మండలం లోని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక హై స్కూల్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ మీదుగా చింతకాని బస్సు స్టాండ్ వరకు సాగింది... డ్రగ్స్ నిర్మూలన కు వ్యతిరేకంగా విద్యార్థులు ప్లకార్డులు చేత పూని నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అనంతుల రమేష్ ఎంపీడీవో ఆర్ రామయ్య ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ యువకులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, పలువు రు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా కార్యచరణ

**ఖమ్మం యాంటీ డ్రగ్స్ వారియర్‌గా నిలపాలి**

**ఆరేళ్లలో 265 మంది అరెస్ట్,**

**11కోట్ల విలువ చేసే గంజాయి స్వాధీనం**

**నవసమాజ నిర్మాణంలో భాగస్వామ్యం**

**పోలీస్ కమీషనర్ సునీల్ దత్**



**క్రైం ఖమ్మం, జూన్ 26, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా మాదకద్రవ్యాల రైతు రాష్ట్రంగా మార్చాలని రూపొందించిన కార్యచరణ పురస్కరించుకొని బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఉదయం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం నుండి లకారం ట్యాంక్‌బండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని అన్ని మండలాల సర్కిళ్ల వారిగా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం సునీల్‌దత్ మాట్లాడుతూ యువత యాంటీ డ్రగ్స్ వారియర్‌గా నిలిచి నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా యువత యాంటీ డ్రగ్స్ మత్తు పదార్థాలు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మత్తు అనే మహామ్మారి నుంచి కాపాడేందుకు ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. డ్రగ్స్ వల్ల జీవితం నాశనం చేయదంతో పాటు భవిష్యత్తు లేకుండా చేస్తుందని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకర వ్యాధి అని చాపకింద నీరులా వ్యాప్తి చెందకుండా యువత గ్రహించాలన్నారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత విద్యార్థులు యాంటీ డ్రగ్స్ కమిటీలో సభ్యులుగా చేరి యాంటి డ్రగ్స్ సోల్జర్‌గా సహకరించాలన్నారు. మత్తు పదార్థాలు రవాణా సరఫరా వినియోగంను నిర్మూలించి యాంటి నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరిగే అనర్థాలపై వివిధ శాఖలతో సమన్వయం అవసరం అన్నారు. గత ఆరేళ్లలో 2004 కేసుల్లో 265 మందిని చేసి 14కోట్ల విలువ చేసే 9008 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. జిల్లాలో గంజాయి మత్తుకు అలవాటు పడిన 165 మందికి సైకాలజిస్ట్ ద్వారా కావాల్సిందిగా ఇవ్వడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాల ఉచ్చులో పడకుండా మానవాళి రక్షించేందుకు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. పోలీస్ శాఖ ప్రజల అవగాహన కల్పిస్తుందని గంజాయికారులకు పాల్పడే వారికి టోల్ ఫ్రీ నెంబర్ 8712671111 ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ప్రజలందరూ నాకెందుకులే అనే భావన లేకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడే వారి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఖమ్మం కమీషనరేట్ పరిధిలో వైరా, కల్లూరు, ఖమ్మం రూరల్ డివిజన్ ఏసిపి పరిధిలోని అన్ని మండలాల పోలీస్ స్టేషన్లో ఎస్‌హెచ్‌ఓలు ఆధ్వర్యంలో ప్రజల చైతన్యపరిచారు. జాతీయ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ఈ రోజు నుండి వారం రోజుల పాటు వివిధ పాఠశాలలు కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని పోలీస్ కమీషనర్ సునీల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రామ్‌గోపాల్ రెడ్డి సిపి లాండ్ ఆర్డర్ ప్రసాదరావు, అడిషనల్ డిసిపి అడ్మిన్ నరేష్‌కుమార్, ఖమ్మం నగర ఏసిపి ఎస్‌వి రమణమూర్తి, ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు, రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, రఘునాథపాలెం సిఐ తుమ్మలపల్లి శ్రీహరి, ఖమ్మం నగర ఏసిపి పరిధిలోని సిఐలు ఎం.మోహన్‌బాబు, ఎన్.భానుప్రకాష్, వి.ఉదయ్‌కుమార్, బి.రమేష్, ఎన్.బాలకృష్ణతో పాటు జిల్లా వ్యాప్తంగా కల్లూరు ఏసిపి రఘు,వైరా ఏసిపి రెహామాన్ అన్ని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోలు సిబ్బంది పాల్గొన్నారు.

## వైకుంఠదామంలో శవాలకు బొందలు తీసే వారిపై చర్యలు తీసుకోవాలి

**విలేకరుల సమావేశంలో కాటికాపరి**

**జాంబవంతుడు సొసైటీ అధ్యక్షులు బాలు**

**ఖమ్మం, జూన్ 26, ప్రభాతవార్త:**



ఖమ్మంనగరంలోని ప్రకాష్‌నగర్ (28వ డివిజన్) చిన్న మున్నేరు వైకుంఠదామంలో అంత్యక్రియలకు వచ్చే శవాలకు చెందిన కుటుంబ సభ్యుల వద్ద కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా అదనంగా డబ్బులు తీసుకుని బొందలు తీసి సమాధులు నిర్మించే వారిపై ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని కాటికాపరి జాంబవంతుడు సొసైటీ అధ్యక్షులు చెరుకుపల్లి బాలు డిమాండ్ చేశారు. ఖమ్మంనగరంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొందలు తీసి శవాలు పూడ్చడంతో రాత్రి వేళల్లో కుక్కలు బొందలు తోడి, మృతదేహాల మాంసాన్ని రోడ్డుపైకి తెచ్చి పడవేయడంతో దుర్వాసన వెదజల్లి నివాస ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు. మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది డివిజన్‌లో సేకరించిన చెత్తను వైకుంఠదామంకు పక్కనే పడవేయడంతో దంపింగ్‌యార్డ్‌ను తలపిస్తోందని తెలిపారు.తక్షణమే బొందలు తీసేవారిని గుర్తించి, వారికి సహకరించే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బాలు కోరారు. ఈ సమావేశంలో పంది వేణు, కె.సైదులు, పడిశాల వీరస్వామి, కె.కాశయ్య, గట్టికొండ చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ చార్జీలు పెంపు విరమించుకోవాలి

**బేషరతుగా రూ.2లక్షలు రుణమాఫీ అమలు చేయాలి**

**ఆగస్టులోపు 6గ్యారెంటీలు అమలు చేయకపోతే ఆందోళనలు**

**విలేకర్ల సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**





**కార్పొరేషన్, జూన్ 26, ప్రభాతవార్త:**

ఆగస్టు నుంచి రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెంచినా, వ్యవసాయేతర భూముల విలువలు పెంచడం వల్ల పేద,మధ్య తరగతి ప్రజలపై భారాలు పడతాయని పేర్కొన్నారు. అలాగే బేషరతుగా రూ.2లక్షల రుణమాఫిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టులోపు 6గ్యారెంటీలు అమలు కాకపోతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఖమ్మంలోని సుందరయ్యభవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నున్నా మాట్లాడారు. ప్రభుత్వభూములు ధరలు పెంచాలి కానీ వ్యవసాయేతర భూములు, స్థలాల ధరలను పెంచడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలపై భారం పడుతుందన్నారు. బ్యాంకు లోన్లు చెల్లించే పరిస్థితి కూడా ఉండదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7నెలలు కావస్తున్నా రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ ఎలాంటి కొర్రీలు లేకుండా అమలు చేయాలని, అదే విధంగా ఎన్నికల ముందు కౌలు రైతులకు, రైతులకు రూ.15వేలు, రైతు భరోసా పథకం ఇస్తామని చెప్పి అవి గత ప్రభుత్వం తరహాలోనే సీజన్‌కు రూ.5000 చొప్పున ఇస్తున్నారని తెలిపారు.100 రోజుల్లో 6గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పినప్పటికి అవి అమలుకు నోచుకోలేదన్నారు. ప్రతి పేదవాడికి అన్ని సంక్షేమ పథకాలు అమలు జరిగేలా చూడాలని వారు కోరారు. ఆగస్టులోపు కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా గ్యారెంటీలు అమలు చేయకపోతే సెప్టెంబర్‌లో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ పాల్గొన్నారు.

# గోదావరి వరదలపై కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష

## - మంత్రులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

### - భట్టితో కలిసి పర్యటించనున్న మంత్రులు కోమటిరెడ్డి, పొంగులేటి, తుమ్మల- ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గురువారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో పర్యటించనున్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి కొత్తగూడెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. వర్షాకాలం నేతృత్వంలో గత అనుభవాలను దృష్టిలో ప.ెట్టుకొని ముందస్తుగా గోదావరి వరదలపై కలెక్టరేట్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షిస్తారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పర్యటన కొనసాగనుందిలా... డిప్యూటీ సీఎం తన సహచర మంత్రులతో కలిసి గురువారం ఉదయం హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి కొత్తగూడెంకు ఉదయం 9.30 గంటలకు బయల్దేరుతాను. ఉదయం 10.40 గంటలకు కొత్తగూడెంలోని ప్రగతిమైదానంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఎస్పీ, జిల్లా ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులకు స్వాగతం పలుకుతారు. విద్యానగర్‌లో డీఎంఎఫ్ నిధులు రూ.4 కోట్లతో సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం పోస్టాఫీస్ సమీపంలో అమృత్ 2.0 నిధులు రూ.124 కోట్లతో కొత్తగూడెం మున్సిపాలిటీకి శాశ్వత మంచినీటి సరఫరా పథకం పనులకు శంకుస్థాపన చేస్తారు. అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. మధ్యాహ్నం 12.15 గంటలకు కలెక్టరేట్‌కు చేరుకొని వర్షాకాల నేతృత్వంలో గోదావరి వరదలు వస్తే తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులతో సమీక్షిస్తారు. మధ్యాహ్నం 1.45 గంటలకు కొత్తగూడెం నుంచి హెలీక్యాప్టర్‌లో బయల్దేరి మణుగూరుకు చేరుకుంటారు. ఇటీవల మృతి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిన రామచంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి రామచంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిసాతరు. ఆ తర్వాతపినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నివాసానికి చేరుకుంటారు. మాతృవియోగం పొందిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును పరామర్శించిన అనంతరం హెలీప్యాడ్‌కు చేరుకొని మణుగూరు నుంచి బయల్దేరి హైదరాబాద్‌కు వెళ్తారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రుల పర్యటన నేతృత్వంలో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు, అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## నేరాలు-దారుణాలు

### మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన

#### సత్తుపల్లి, గంగారంలో విద్యార్థులచే ప్రదర్శన ర్యాలీ



సత్తుపల్లి, జూన్ 26, (ప్రభాతవార్త): ప్రపంచ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి, గంగారం గ్రామాల్లో ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ ఆధ్వర్యంలో కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు, సీఐ టి. కిరణ్‌ల ఆధ్వర్యంలో బుధవారం పై గ్రామాలలో విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శనగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల మరియు జలగం



వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్స్ ఊటుకూరి శేషారత్న కుమారి, జేవీఆర్ ఇంచార్జి ప్రిన్సిపల్ రామచంద్రరావుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఏసిపి రఘు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వినియోగం మరియు అక్రమ రవాణా చేసిన వారికి నేరాన్ని బట్టి విధించే శిక్షలను మరియు ఈ మాదకద్రవ్యాల వల్ల కలిగే అ నారోగ్య సమస్యలపై విద్యార్థినీ, విద్యార్థులకు రఘు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల మోజులో పడి విద్యార్థులు మరియు యువత విచక్షణను కోల్పోతున్నారని, మానవీయ విలువలను కూడా లెక్క చేయడంలేదని ఈ మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి సీఐ టి. కిరణ్ విద్యార్థినీ,విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా చట్ట విరుద్ధమైన డ్రగ్స్ గురించి విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాస రచన మరియు చిత్ర లేఖనం పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి. వీరన్న, ఎ న్ఎస్ఎస్ యూనిట్ పీవో. డా. ఎం. మాధవి, యాంటి డ్రగ్ కమిటీ సభ్యులు బంగారి, సారంగ పాణి, రాంబాబు, మధు, చెన్నారావు, రాజ్యలక్ష్మీ, మల్లిక, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు యాంటి డ్రగ్స్ అవేర్‌నెస్‌పై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

## బాలికల చదువు దేశ భవితకు వెలుగు

బోనకల్, జూన్ 26, ప్రభాతవార్త

బాలికలు పూర్తిస్థాయిలో చదువుకున్నపుడే దేశం అభివృద్ధి చెందుతుందని పంచాయతీ సెక్రటరీ రఘు అన్నారు. ఎఫర్ట్ సంస్థ బాలికల చదువు అవశ్యకత గురించి నిర్వహిస్తున్న పూరీ పథాయి, దేశ్‌కీ భలాయీ అనే క్యాంపెయిన్‌లో భాగంగా ముష్టికుంట గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు ఎలాంటి వివక్ష లేకుండా తమ చదువును పూర్తి చేసుకోవాలని, ఆవిధంగా చేసుకునేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో స్కూల్ టీచర్ నర్సింహారావు మాట్లాడుతూ బాలికలు పూర్తి చదువు అనగా మాధ్యమిక, ఉన్నత విద్యను ఎలాంటి అవరోధాలు లేకుండా పూర్తి చేసినపుడే వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడం వల్ల ఒక మంచి కుటుంబాన్ని నిర్వహించగలుతారని అన్నారు. తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మెడికల్ ఆఫీసర్ సాయిప్రియాంక మాట్లాడుతూ బాలికలు పూర్తిస్థాయిలో చదువకోవడం వల్ల వారు సామాజికంగా ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా జరిగే అవరోధాలను తట్టుకోగలుతారని, లేనట్లయితే బాల్య వివాహాలకు లైంగిక పరమైన వేదింపులక గురయ్యే అవకాశం ఉందన్నారు. ఎఫర్ట్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ అరుణ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా బాలికల యొక్క పూర్తి విద్య గురించి ఈ క్యాంపెయిన్‌ను ఆగస్టు 15 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చాంద్‌బీ, అంగన్‌వాడీ టీచర్లు రాజ్యలక్ష్మి, అనిత రాజ్యం, ఎఎన్ఎంలు శివాణి, శోభ, ఆశా కార్యకర్తలు సకినాబి, నారాయణమ్మ, రమాదేవి, గ్రామ పెద్దలు, విద్యార్థులు, ఎఫర్ట్ సంస్థ ఇంఛార్జి శ్రావణి పాల్గొన్నారు.

## నేడు తూము ప్రకాశరావు వర్ధంతి

బోనకల్, జూన్ 26, ప్రభాతవార్త



పీడిత ప్రజల ఆశాజ్యోతి, అమరజీవి, సిపిఐ నాయకులు తూము ప్రకాశరావు 42వ వర్ధంతి సభను కలకోటలో ఉదయం పది గంటలకు రాయన్నపేటలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తెలిపారు. ఈ సభకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, తోట రామాంజనేయులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నారాయణపురం పిఏసిఎస్ చైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు, తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. వర్ధంతి సభకు సిపిఐ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అక్రమ ఇసుక నిల్వలను అరికట్టాలని వినతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

అక్రమ ఇసుక నిల్వలను అరికట్టాలని మహాజన సమితి ఆదివాసీ మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి బుధవారం తహసిల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో పీసా చట్టం ప్రకారం ఆదివాసీలతో గ్రామసభ నిర్వహించి ఆ సభల ద్వారా ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ శ్రీనివాస్ అక్రమ ఇసుక నిల్వలను అరికడతానని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సమితి జిల్లా అధ్యక్షురాలు పలక ఆదిలక్ష్మి, విశాల భారతి ఉన్నారు.

## సేవాలాల్ సేన మండల కమిటీ ఎన్నికలు

కామేపల్లి, జూన్ 26 (ప్రభాతవార్త):

సేవాలాల్ సేన కామేపల్లి మండల కమిటి ఎన్నికలు బుధవారం జిల్లా కన్వీనర్ బానోత్ శ్రీకాంత్ అధ్యక్షతన కొత్తలింగాల కోటమైసమ్మ ఆలయం వద్ద నిర్వహించారు.రాష్ట్ర కో కన్వీనర్ బి.కిషన్ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.మండల అధ్యక్షులుగా లకావత్ సురేష్,యువజన అధ్యక్షులుగా బానోత్ బాలకృష్ణ నాయక్,విద్యార్థి సంఘం మండల అధనయక్షులుగా బావ్‌సింగ్ నాయక్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం కన్వీనర్ చందు నాయక్,శ్రీను నాయక్,రామకృష్ణ నాయక్, అనిల్,వీరన్న,గణేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ డ్రగ్ డే ర్యాలీ

బోనకల్, జూన్ 26, ప్రభాతవార్త

యాంటి డ్రగ్‌డే సందర్భంగా బుధవారం బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, బోనకల్ మండల ఎస్ఐ మధుబాబు ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు బోనకల్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుబాబు మాట్లాడుతూ విద్యార్థులకు , యువతకు మాదక ద్రవ్యాలను సేవించడం వల్ల వచ్చే దుష్పరిణామాలను, ఆరోగ్యపరంగా, చట్టపరంగా వచ్చే ఇబ్బందులను వివరించారు. మొదటగా చిన్నగా మొదలయ్యే ఈ వ్యసనం జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని హెచ్చరించారు. ఈర్యాలీలో కళాశాల విద్యార్థులు నినాదాలతో, ప్లకార్డులతో బోనకల్‌లో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నళిని శ్రీ, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలను షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయాలి

### -లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్, డీఆర్డీవో విద్యాచందన

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

నర్సరీలలో పెంచే మొక్కలను షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయాలని లోకల్ బాడీ అడిషనల్ కలెక్ట్ కలెక్టర్ డీఆర్‌డీవో విద్యాచందన అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. మండల పరిధిలోని అంజనాపురం, మొరంపల్లి బంజర గ్రామపంచాయతీలోని నర్సరీలను లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్, డీఆర్‌డీవో విద్యాచందన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలలో మొక్కల పెంపకంపై పలు సూచనలను, సలహాలను అందించారు. ఎండ తీవ్రతను బట్టి ఉదయం, సాయంత్రం మొక్కలకు నీటిని తగు మోతాదులో అందించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జములారెడ్డి, ఎస్‌బీఎం కన్సల్టెంట్, ఏపీవో పంచాయతీ కార్యదర్శులు పురుషోత్తం, భవాని, ఈసీ, టీఏలు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.పి సఖి సేవా కేంద్రం ప్రారంభం

అన్నపురెడ్డిపల్లి, జూన్ 26, ప్రభాతవార్త



వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో బుధవారం హెచ్.పి సఖి సేవా కేంద్రాన్ని మండల కేంద్రంలో ప్రారంభించినట్లు చంద్రుగొండ విజయకృష్ణ గ్యాస్ ఎజన్సీ నిర్వాహకులు సురేష్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగ దారులు దళారుల వద్ద ఎక్కువ ధర చెల్లించి సిలిండర్లుకొనుగోలు చేయకుండా హెచ్.పి సేవా కేంద్రంలో నిర్ణీత ధరకే పొందవచ్చని, అంతేకాకుండా గ్యాస్ సిలిండర్ల వల్లసమస్యలు ఉంటే తగిన సలహాలు, సూచనలు ఈ కేంద్రంలో అందజేస్తారని, పరిసర గ్రామాల ప్రజలుఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సఖి సేవాకేంద్రం నిర్వాహకురాలుఇమ్మడి అరుణకుమారి, గ్రామస్తులు దోసపాటి రాంబాబు, శంకర్రావు, నర్సమ్మ, సీత తదితరులు పాల్గొన్నారు.




## సమస్యలను పరిశీలించి నివేదికలు ఇవ్వండి

**-అధికారులను ఆదేశించిన డా.తెల్లం**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం అయ్యప్ప కాలనీలోని సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం కొరకు కాలనీలోని ప్రజలు,అధికారులతో కలిసి స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు పర్యటించారు. కాలనీలోని సమస్యలను సమీక్షించారు. సమస్యలకు పూర్తి నివేదికలు సమర్పించాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్ ఏఈ రాజారావులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిషన్‌భగీరథ లైన్ ఆపరేటర్ శివ, మండల కాంగ్రెస్ నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, బొంబోతుల రాజీవ్, ఎం.డీ.నవాబ్, అరికెల తిరుపతిరావు, చింతాటి చిట్టిబాబు, నర్రా రాము, చుక్క సుధాకర్, తాళ్ల రవికుమార్, మామిడి పుల్లారావు, భీమవరపు వెంకట్‌రెడ్డి, చెగోండి శ్రీనివాస్, తంబాళ్ళ కృష్ణారావు, ఒగె రమణ, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్‌క్రాస్,లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**-ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



ఇండియన్ రెడ్‌క్రాస్ ఆఫ్ భద్రాచలం, లయన్స్ సేవలు అభినందనీయమని భద్రాచలం శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఇండస్ట్రీరియల్ ఏరియాలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆఫ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అయిన స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యచికిత్స కేంద్రం, మందుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు, డా.చంద్రప్రసాద్, డా.చావా యుగేందర్, వై.సూర్యానారాయణ, లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షుడు భీమవరపు వెంకట్‌రెడ్డి, ఇండస్ట్రీరియల్ ఏరియా ప్రెసిడెంట్ వాతాడి దుర్గారావు, ప్రోగ్రాం చైర్మన్ అనుగోజు నరసింహాచారి, ఉమా శంకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ వాహనాన్ని ప్రారంభించిన ఎంపీడీవో

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

తాళ్లగొమ్మూరు గ్రామపంచాయతీ చెత్త సేకరణ నూతన వాహనాన్ని ఎంపీడీవో జమాల్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలందరూ పరిశుద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ఇంటి ఆవరణలో తడి,పొడి చెత్త వేరు చేసి పంచాయతీ వాహనం మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు సిబ్బందికి అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తాళ్లగొమ్మూరు స్పెషల్ ఆఫీసర్ సలోమి, పంచాయతీ కార్యదర్శి తలగాని మురళి, బెల్లంకొండ రామారావు, బెల్లంకొండ ప్రసాద్, చల్లకోటి పూర్ణచంద్రరావు, ముత్యాల సాగర్, కేశగాని శ్రీనివాస్‌గౌడ్, పాటినారాయణరెడ్డి, లేడా సాంబశివరావు, జమ్మి సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# పాశవిక సైనిక దాడులను తక్షణమే నిలిపి వేయాలి

**-ప్రజలు జూలై 1న ప్రపంచ కగార్ వ్యతిరేక దినంగా పాటించండి**

**-మావోయిస్టు రాష్ట్ర నేత ఆజాద్**

*చర్ల, ప్రభాతవార్త :*

దేశ ప్రజలపై కొనసాగుతున్న నిర్దాక్షిణ్యమైన పాశవిక సైనిక దాడులను తక్షణమే నిలిపి వేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఆజాద్ పేరిట బుధవారం పత్రికలకు లేఖ విడుదలైంది. ఆ లేఖలో ఈ విధంగా పేర్కొని ఉంది ... బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో ముఖ్యంగా మధ్య భారతదేశంలోని దండకారణ్యంలో రాజకీయాధికారం కోసం జల్,జంగల్, జమీన్ కోసం పోరాడుతున్న విప్లవకారులపై, ఆదివాసీలపై నూతనంగా కగార్ పేరుతో సైనిక క్యాంపెయిన్ చేపట్టి ఆరు నెలలుగా ఉచకోత మొదలు పెట్టారని పేర్కొన్నారు. బీజాపూర్ జిల్లా




ముదువెండి గ్రామంలో ఆరు నెలల పాపతో మొదలైన ఈ ఊచకోత వారానికొక ఘటనతో ఇంకా కొనసాగుతూనే ఉందని, జనవరి నుంచి ఇప్పటి వరకు 130 మందిని పైగా హత్యలు చేశారని తెలిపారు. పిట్టపడా, చిపురు బట్టి, కొర్చెల్, పిడియా, ఆపటోలా, కాకూర్ లాంటి అమానవీయ చర్యలకు పాల్పడుతూ నరసంహారం సృష్టిస్తున్నారని, హత్యలకు గురైన వారి శవాలకు డ్రెస్‌లు తొడిగి ఎన్‌కౌంటర్‌లుగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. భారతదేశంలో జరుగుతున్న ఇంతటి నరసంహారాన్ని చూసి స్పందించిన అంతర్జాతీయ సమాజం ఏకమై భారత ప్రజాయుద్ధాన్ని కాపాడుకోవడానికి అమెరికా, లాటిన్ అమెరికా, యూరప్, ఆఫ్రికా, ఆసియా ఖండాలలో కగార్ పేరుతో చట్ట విరుద్ధంగా జరుగుతున్న ఫాసిస్టు దురాఘాతాలను వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. ఆయా దేశాల్లో కగార్ వ్యతిరేక ప్రదర్శనలు చేపడుతున్నారని, ఈ కగార్ దాడిని విప్లవ ప్రజానీకం, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, రచయితలు, జర్నలిస్టులు కూడా నిర్ద్వంద్వంగా వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే పాశవిక సైనిక దాడులను నిలిపివేయాలని, మొహరించిన బలగాలను వెనక్కి తీసుకోవాలని, భారత ప్రజాయుద్ధ అంతర్జాతీయ సంఘీభావ కమిటీ జూలై 1వ తేదీన ప్రపంచ కగార్ వ్యతిరేక పాటించాలని పిలుపునిచ్చిందని తెలిపారు. ఈ పిలుపుకు మద్దతుగా తెలంగాణ ప్రజలు ప్రజాహితం కోరుతున్న వాళ్ళు, జూలై 1న కగార్ వ్యతిరేక ప్రదర్శనలు చేపట్టాలని ఆ లేఖ ద్వారా పిలుపునిచ్చారు.

## చేతన మీ సేవ నిర్వహకుడు రంజిత్ దాతృత్వం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణానికి చెందిన కాపుల గోపి ఇటీవల మరణించడంతో దశదిన కార్యక్రమానికి చేతన మీ సేవా నిర్వహకుడు భూక్య రంజిత్ 50 కేజీల బియ్యాన్ని వితరణ చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. మంగళవారం స్థానిక ఎంపీ కాలనీలోని కాపుల గోపి స్వగృహానికి వెళ్ళి మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి తన సంతాప సానుభూతిని తెలిపారు. మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొప్పుల మురళి చేతులమీదుగా బియ్యాన్ని అందజేశారు.

## ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో,బీసీ బాలుర వసతి గృహంలో బుధవారం నిర్వహించిన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు పంపిణీ కార్యక్రమాల్లో ముఖ్య అతిధిగా స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు హాజరై పంపిణీ చేశారు. విద్యార్ధులందరూ మంచిగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులు, చదువుకున్న పాఠశాల,కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సీ.హెచ్.కృష్ణవేణి, ఏజీఎంవో వరరాజు, ఎన్‌ఎస్‌ఎస్ సీవో ఆనంద్‌బాబు, అధ్యాపకులు కృషిద్, బాలకృష్ణ, గ్రంథాలయ ఇంచార్జ్ పోచల రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.డీ.నవాబ్, భీమవరపు వెంకట్‌రెడ్డి, గాడి విజయ్,నర్రా రాము, పుల్లగిరి నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్‌లను వెంటనే లబ్ధిదారుల ఖాతాలో వేయాలి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆసరా ఫించన్‌లు, లబ్ధిదారులకు వెంటనే వారి వారి ఖాతాలలో వేయాలని సీపీయం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 8వ వార్డు మనుబోతుల చెరువు కాలనీలో రాజలింగం అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ .. గత ప్రభుత్వం రెండు నెలలుగా వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు, ఒంటరి మహిళ ఫించన్లు, లబ్ధిదారులకు అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన విమర్శించారు. ఏప్రిల్, మే రెండు నెలల ఫించన్ డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని, తక్షణమే ఆసరా ఫించన్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలలో భాగంగా ఆసరా ఫించన్ రూ.4వేలకు పెంచి అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా, పట్టణ కమిటీ సభ్యులు జీ.లక్ష్మణ్, పార్టీ సభ్యులు చిట్టెమ్మ, సక్కుభాయి, భాయమ్మ, సీనమ్మ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి పల్టీ కొట్టిన లారీ

*సారపాక, ప్రభాతవార్త :*

అదుపు తప్పి లారీ మల్టీ కొట్టిన సంఘటన భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి... సీజీ 17కేఎస్7679 నెంబర్ గల లారీ గోధుమల లోడుతో జగదల్పూర్ నుంచి రాజమండ్రి వెళుతుంది. ఈ క్రమంలో సారపాక గ్రామంలోని పాత సారపాక మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి పక్కనే ఉన్న కాలువలో పడిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ తీవ్రంగా గాయాల పాలయ్యారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బూర్గంపహాడ్ పోలీసు అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు.



# మత్తు పదార్థాల వాడకంతో జీవితం చిత్తు

**మధిరరూరల్, జూన్ 26, (ప్రభాతవార్త):**
మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మధిర సీఐ మధు సూచించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా వారంరోజులపాటు పట్టణాలు, మండలాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు సీఐ తెలిపారు.





దీనిలో భాగంగా బుధవారం మధిర హైకేర్ హాస్పిటల్ నుంచి మెయిన్ రోడ్డు మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం సంకల్పంతో డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్‌గా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యువత, ప్రజలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ సంధ్య, ఎక్సైజ్‌శాఖ అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

అలాగే మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో రూరల్ ఎస్ఐ లక్ష్మీభార్గవి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులచేత ప్రతిజ్ఞ చేయించారు. అలాగే



మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హెచ్.వీరబాబు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వీరబాబు మాట్లాడుతూ కుటుంబసభ్యులు, తల్లిదండ్రులు పిల్లల్ని గమనిస్తూ ఉండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా కట్టడి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద



వైద్యాధికారి డాక్టర్ పాతూరి శ్రీనివాసరావు, వైద్యసిబ్బంది సుభాషిని, భాస్కర్‌రావు, పుతిలి బాయ్, రజని, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడదాం...**

డ్రగ్స్ రహిత సమాజం కోసం మనందరం పాటుపడదామని మధిర సీఐ డి.మధు సూచించారు. షేర్ చేయూత మత్తు పదార్థాల బానిసల పునరావాస కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన, అక్రమ రవాణా నిరోధంపై అవగాహన సదస్సు ను షేర్ సంస్థ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మత్తుగా గమ్మత్తుగా ఉండే ఏవిషయమైనా జీవితాన్ని నాశనం చేస్తుందని, బాల్యంలో క్రమశిక్షణగా పెరిగి జీవితాన్ని మలుచుకుంటే ఒక వయస్సు వచ్చిన తర్వాత తన జీవితాన్ని, కుటుంబాన్ని,



తల్లిదండ్రులను మంచిగా చూసుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దెందుకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్, టౌన్ ఎస్ఐ సంధ్య, ఎక్సైజ్ ఎస్ఐ జనార్ధన్‌రెడ్డి, డాక్టర్ ప్రాణహిత్‌రెడ్డి, లంకా కొండయ్య, సిస్టర్ హరిణి, వెంకట్, మాధవరపు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**ప్రతి విద్యార్థి సైనికుడవ్వాలి**

ప్రతి విద్యార్థి మత్తు పదార్థాలు సమాజంలో లేకుండా చేయాలంటే సైనికులై పోరాడాలని మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీభార్గవి అన్నారు. దెందుకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల నివారణ, అక్రమ రవాణాపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో గంజాయి విక్రయాలు జోరుగా నడుస్తున్నాయని ఇలాంటి వాటి మీద ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. సేవా వికాసం, బాల గణేష్ అసోసియేషన్‌వారు ఈ కార్యక్రమం ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్, వైద్యాధికారి పృథ్వీరాజ్‌నాయక్, పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వరరావు, నిర్వాహకులు పార్థసారథి, గీత, అయితం వెంకటేశ్వరరావు, లంకా కొండయ్య పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**మధిరరూరల్, జూన్ 26, (ప్రభాతవార్త):**
ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని వాటి ద్వారా లబ్ధి పొందాలని ఎంపీపీ మెండెం లలిత సూచించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో లేబర్ డిపార్ట్‌మెంట్ ద్వారా శిక్షణ పొందిన సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలర్స్, పెయింటర్స్‌కు బుధవారం ఎంపీపీ లలిత సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ కె.వెంకటరాజు, మ్యాక్స్ సిబ్బంది వెంకటకృష్ణ, రామ్, నారాయణ, గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మూడు కంప్యూటర్ల వితరణ

**మధిరరూరల్, జూన్ 26, (ప్రభాతవార్త):**



మధిరలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పుల్లఖండం సత్యనారాయణమూర్తి రూ.50వేల విలువైన మూడు కంప్యూటర్లు, 20కుర్చీలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి మాట్లాడుతూ



కళాశాలకు కంప్యూటర్లు అందజేసినన దాత పుల్లఖండం సత్యనారాయణమూర్తి, కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న మాధవరపు నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దాత సత్యనారాయణమూర్తిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎల్‌యూఎంఎన్ఐ ప్రెసిడెంట్ అశోక్‌బాబు, కోశాధికారి జమీర్, వైస్ ప్రెసిడెంట్ బాలస్వామి, సభ్యులు చావా రామచంద్రరావు, రిటైర్డ్ కామర్స్ అధ్యాపకుడు లక్ష్మీపతిరావు, కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ కె.రవికుమార్, అధ్యాపకులు జి.అరుణ, పి.సుజాత, శ్రీనివాసరావు, అధ్యాపకేతరులు అఫ్జల్, హరినాథ్‌బాబు, సునీల్, పుణ్యవతి, నాగలక్ష్మీ పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులకు గుర్తింపునివ్వాలి



**మధిరరూరల్, జూన్ 26, (ప్రభాతవార్త):**
గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం తగిన గుర్తింపునివ్వాలని, పదే, పల్లె ప్రజలకు ప్రాథమిక వైద్యసేవలందించేందుకు సహకరించాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం కారేపల్లిలో జరిగిన సభలో అధ్యక్ష, కార్యదర్శులు బి.వెంకటేశ్వర్లు, షేక్.మస్తాన్‌పాషా మాట్లాడుతూ రాత్రీపగలు అనే తేడా లేకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని, ప్రభుత్వం తగిన గుర్తింపునిచ్చి ప్రోత్సహించకపోవడం సరైంది కాదన్నారు. గ్రామీణ వైద్యులు అందిస్తున్న సేవలపై ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఒక్కసారి పునరాలోచన చేసి తక్షణమే గ్రామీణ వైద్యులపై చేసే దాడులను నిలిపివేయాలని కోరారు. ఈ సందర్భంగా మస్తాన్ పాషాను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, అమృతరావు, గండమాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం జోనల్ మ్యాప్‌ల ప్రదర్శన




**మధిరరూరల్, జూన్ 26, (ప్రభాతవార్త):**
మధిర మునిసిపాలిటీలో అండర్‌గ్రౌండ్ నిర్మాణానికి సంబంధించిన డ్రాఫ్ట్ జోనల్ మ్యాప్స్‌ను ప్రదర్శించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో బుధవారం డ్రాఫ్ట్ జోనల్ మ్యాప్స్ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. మధిర మునిసిపాలిటీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.128కోట్లు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్లు మొండితోక లత, శీలం విద్యాలత, మునిసిపల్ కమిషనర్ వేణు, కౌన్సిలర్లు మల్లాది వాసు, కట్టా గాంధీ, మునుగోటి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు మొండితోక జయాకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## గంజాయ్, మారకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేద్దాం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
గంజాయ్, గుట్కా, మారక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇల్లెందు డిఎస్పీ చంద్రబాను అన్నారు. బుధవారం ఇల్లెందులో పోలీసు, ఫైర్, ఫారెస్ట్, కళాశాల విద్యార్థులందరూ కలసి గంజాయ్, గుట్కా, మారక ద్రవ్యాల నిర్మూలనకై అవగాహన ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారి మీదుగా సాగిన ఈ ర్యాలీని ఉద్దేశించి ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను మాట్లాడారు. ముందుగా విద్యార్థులందరితో మత్తు పదార్థాలను విక్రయించే, వినియోగించే వారి సమాచారాన్ని ఇస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగిస్తే భవిష్యత్తులో క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడే అవకాశముంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి తమ ఇళ్లలో మత్తు పదార్థాలు సేవించే వారికి వీటిపై అవగాహన కల్పించి వాటికి దూరమయ్యేలా కృషి చేయాలని సూచించారు. గుట్కా, అంబర్, గంజాయ్‌లను విక్రయించే, సేవించే వారి సమాచారాన్ని పోలీసు వారికి అందించాలని ఫలితంగా వాటిని పూర్తిగా అరికట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అంతే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా మత్తు, గంజాయ్, గుట్కాల అక్రమ రవాణా, విక్రయాలను కొనసాగిస్తే అవసరమైతే రౌడీషీటర్ సైతం ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థులు మారక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మారక ద్రవ్యాలు సేవిస్తూ పట్టుబడితే కేసుల్లో ఇరుక్కుంటారని ఫలితంగా భవిష్యత్తు నాశనమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ సందీప్‌కుమార్, ఫైర్, ఫారెస్ట్ సిబ్బంది, కళాశాల విద్యార్థులు, అద్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫైల్స్ బహుకరణ



ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:
పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం పిల్లి శ్రీనివాసరావు విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలను బధ్రపరుచుకునేందుకు ఫైల్స్‌ను బహుకరించారు. బుధవారం ఈ మేరకు పాఠశాలలో పది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువుల్లో మరింత రాణించాలని ఆకాంక్షించారు. తల్లి దండ్రుల ఆశయాల మేరకు చదువులను కొనసాగించాలని నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అధిగమించేంత వరకు విశ్రమించవద్దని తెలిపారు. సమాజంలో మంచిని మాత్రమే గ్రహించి చెడుకు దూరంగా ఉండాలని సూచించారు. సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని, చెడుఅలవాట్లను దరిచేరకుండా చూసుకోవాలని మంచి వారితో స్నేహం చేయాలని తెలిపారు. కళాశాల విద్యలో అధ్యాపకులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్పన, రాధాకృష్ణకుమారి, రాధ, అంజయ్య, దూప్‌సింగ్, ఆశాకుమారి, సైదులు, రఘు, వెంకటరెడ్డి, శరత్ బాబు, స్వరూపారాణి, స్వరూప, రాంలాల్, పద్మ, దేవిలాల్ పాల్గొన్నారు.

## విద్యుత్తు, ఇంధన వనరులను ఆదాచేద్దాం: జీఎం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:
గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించుటకై ప్రతి ఒక్కరూ విద్యుత్తు, ఇంధన వనరులను ఆదాచేయాల్సిన అవసరం ఉందని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంటూ ప్రతి ఉద్యోగి ఇళ్లలో ఎల్ఈడీ, ట్యూబులు, ఎల్ఈడీ బల్బులు వాడాలని, ఇమ్మెర్షన్ వాటర్ హీటర్లను మోటార్లను పూర్తిగా నిషేధించాలని, అవసరం లేని ప్రదేశాలలో లైట్లు, ఫ్యానులను ఆపివేయాలని, అలంకరణ దీపాలను తగ్గించాలని, 4 స్టార్, 5స్టార్ రేటింగ్ ఉండే గృహోపకరణములను వినియోగించాలని, తరిగిపోతున్న డీజిల్, పెట్రోల్‌పై ఆధారపడే వాహనాలను తగ్గించుకోవాలని పేర్కొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో కాళ్లకు చెప్పులు వేసుకుని మాత్రమే విద్యుత్తు పరికరాలను ముట్టుకోవాలని, విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడితే ఎలక్ట్రీషియన్‌తోమాత్రమే మరమ్మత్తులు చేయించుకోవాలని పేర్కొన్నారు.

## కారుణ్య నియామకాలకై ఇంటర్వ్యూలు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:
సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఏరియా జీఎం జాన్ ఆనందర్ ఆదేశాల మేరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసుడికి ఇంటర్వ్యూలను ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య నిర్వహించారు. బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఏరియా వైద్యశాల నుంచి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వరసుడికి వారి కుటుంబ సభ్యుల మరియు సాక్షుల సమయంలో ఇంటర్వ్యూలు నిర్వహించామని తెలిపారు. అనంతరం వైద్యపరీక్షల కొరకు పంపించి నియామక ఉత్తర్వ్యూలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిజియం(పర్సనల్) మోహన్‌రావు, డాక్టర్ మల్లారెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూపరాణి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన ఉండాలి


ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా అరికట్టడంపై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మారక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకుని ఎస్టీ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి తెలిసిన వ్యక్తుల ద్వారా వారికి తెలియకుండానే అక్రమ రవాణాకు బాధ్యులు య్యే అవకాశం ఉందని తెలిపారు. అందకు విద్యార్థినులు తెలియకుండా అపరిచిత వ్యక్తులు ఇచ్చే వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఫలితంగా ఎటువంటి ఇబ్బందులకు గురవ్వరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వర్‌రావు, జాయింట్ సెక్రటరీ కీర్తి కార్తీక్, ఇల్లెందు ఎస్.ఐ సందీప్ కుమార్, ఆశ్రమ పాఠశాల హెచ్ఎమ్ పద్మ, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాన్ని అక్రమంగా కూల్చేశారు

ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:



ఇల్లెందు మండలం బాలాజీ నగర్ పంచాయతీ సంజయ్‌నగర్‌లో గత ముప్పై సంవత్సరాలుగా వినాయకుడి ఉత్సవాలను నిర్వహించుకునే మండపాన్ని కొంత మంది అక్రమంగా కూల్చివేశారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాలాజీ నగర్ ప్రజలు మాజీ వైస్ ఎంపీపీ ప్రమోద్ అన్నారు. ఈ మేరకు బుధవారం కాలనీ వాసులు మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలుగా తమ కాలనీలో ఇదే స్థలంలో వినాయకుడి ఉత్సవాలను చేస్తున్నామని, అంతే కాకుండా శ్రీరామనవమీ వేడుకలను సైతం ఎంతో వైభవోపేతంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఇటీవల కాలంలోనే బస్తీవాసులు, భక్తుల చందాలతో మండపాన్ని సైతం ఏర్పాటు చేసుకుని వేడుకలను నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ఇన్ని సంవత్సరాల నుంచి మాట్లాడని కొందరు వ్యక్తులు ఇటీవల కాలంలో ఈ స్థలం తమదేనని తప్పుడు ధృవీకరణ పత్రాలను తీసుకొచ్చి స్థలం ఆక్రమణకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు. బుధవారం బస్తీలో ఎవ్వరూ లేని సమయంలో జేసీబీ సహాయంతో వినాయకుడి మండపాన్ని కూల్చివేశారని అన్నారు. ఈ విషయంపై తమకు న్యాయం చేయాలని బస్తీ వాసులు పేర్కొంటున్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పారిశుద్ధ్యంపై పురపాలకంలో ప్రత్యేక డ్రైవ్



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
ఇల్లెందు పురపాలకం పరిధిలోని అన్ని వార్డుల్లో పారిశుధ్య సమస్యలు తెలత్తకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో వార్డుల వారీగా ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని 5వ వార్డులో చేపడుతున్న ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులో ఎటువంటి పారిశుద్ధ్యపనుల విషయంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో వార్డుల్లో ఇబ్బందులు ఉండకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. అదే విధంగా 3, 13 ,14 వార్డుల్లో తాగు నీటి సమస్య తెలత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పురపాలకం ఏర్పడ్డ నాటి నుంచి ఈ వార్డుల్లో సింగరేణి వారు సరఫరా చేశేవారని తాగునీటి కోసం ప్రజలు ఎన్నో అవస్థలు పడ్డారని పేర్కొన్నారు. ప్రస్తుతం మున్సిపాలిటిద్వారా తాగు నీటి సరఫరా చేస్తున్నామని తెలిపారు. సింగరేణి తాగునీటి సరఫరా చేయకున్నా మున్సిపాలిటీ ద్వారా తాగునీటిని సరఫరా చేస్తుండటంతో ప్రజలు ఎంతో హర్షిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వర్‌రావు, కడకంచి పద్మ, మాజీ కౌన్సిలర్ ఎలమందల వాసు, నయామ్, వెంకన్న, చిన్నిసింగ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అడవిబాట పట్టిన అధికారులు ప్రజాప్రతినిదులు

ఆళ్లపల్లి జూన్ 26 ప్రభతవార్త:
కొండకోయలలో నివసించే గొత్తికోయల వారి పరిస్థితులు స్థితిగతులు తెలుసుకోవడం కోసం ప్రత్యేక బృందం అదికారులు ప్రజాప్రతినిదులు బుదవారం మండలకేంద్రంనుండి సుమారు 20 కి అడివిభాగంలో ఎలాంటి వాహనాలు నడవవని కాలిభాటలో ఇన్‌చార్జి ఎంపీడీఓ బత్తిన శ్రీనువాసరావు సిఐ సురేష్ ఎస్ రతీష్ డాక్టర్‌రేవంత్ ఎంపీపి కొండ్రు మంజుభార్గవి ద్విచక్రవాహలతో గొత్తికోయలు ఉన్న బూసురాయి గ్రామాన్ని సందర్శించి అక్కడ వారు నివచించే స్థితిగతులను తెలుసుకోని వారితో మమేకమై మానవ జీవన శైలి గురించి అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతు ప్రస్తుతం ఇప్పుడున్న కంప్యూటర్ యుగంలో మనవ ప్రపంచం చాల ముందడుగులో ఉందని దానిలో బాగంగా ఈ అడివిలో నివచించే గొత్తికోయలు పరిస్థితులను చూస్తే చాల దారునమని అన్నారు.కనక మీరు ఈ కారుణ్య అడిలో నివస్తూ జీవనం కొనసాగిస్తున్నారని అసలే వర్షారణ వర్షాలంలో దోమలు ఉండటం వలన విషజ్వరాలు సంబవిస్తాయని ఇంటి పరిసరాలు పరిశుభ్రత ఆరోగ్య బద్రత అంటు వ్యాదులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని. మీకు ఎలాంటి ఆరోగ్యపరిస్థిలు బాగలేక పోయున తక్షణమే వైద్యఅదికారిని సంప్రదించాలని వారన్నారు. వర్షాలంలో జీజనలో ఎక్కువ ఈ మండలంలో ఆదివాసులు నివసిస్తారు కనుక ఎక్కువ వర్షాలంలో ఆదవాసి ప్రజల ఇండ్ల చుట్టూ పొలాలు చెలకలు ఉంటాయి కనుక దోమలు వలన విష జ్వరాలు డెంగ్యూ మలేరియా జ్వరాలు వచ్చే ఆవకాశాలు ఉన్నాయా కాబట్టి ఆదికారులు ప్రజాప్రతినిదులతో ప్రతి గ్రామంలో ముందస్తూగా ఎల్త్ క్యాంప్‌లు ఎర్పాటు చేసి వ్యాదులు ప్రబలకుండా చూస్తామని వారన్నారు.ఇప్పుడున్న పరిష్థితులోప్రజలకు సికిల్‌సెల్ అనేమీయ అనే వ్యాది ప్రబలకుండా ఆ వ్యాది గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తామని వారన్నారు.సీఐ సురేష్ ఎస్ రతీష్ ఆధ్వర్యంలో గొత్తికోయల యువత్ కి వాలీబాల్ కిట్ ని పంపిణీ చేశారు.డాక్టర్ రేవంత్ హల్త్ క్యాంప్ ఎర్పాటు చేసి వారికి వైద్యపరిక్షలు చేయించి మందులు పంపిణీ చేశారు.ప్రస్తుతం వారి ఆరోగ్యపరిస్థితులు నిలకడగానే ఉన్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వైద్యసిబ్బంది, కార్యదర్శులు,తదితరులు పాల్గొనారుజ

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి -ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**అశ్వారావుపేట రూరల్, జూన్ 26 ప్రభాతవార్త:**
యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా వాటికి దూరంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం



మండల కేంద్రం అశ్వారావుపేటలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గంజాయి మరియు మత్తు పదార్థాల వాడకం మరియు రవాణా నిషేదంపై అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ ప్రస్తుతం యువత ఎక్కువగా గంజాయికి బానిసలై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఇది చాలా బాధాకరమైన విషయమని అన్నారు. గంజాయి, మత్తుపదార్థాల రవాణా మరియు



సేవించే వారిపై ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం కఠిన శిక్షలు అమలు చేయబడతాయని అన్నారు. ప్రభుత్వం గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, సిఐ జితేందర్‌రెడ్డి, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మణిదీప్**



**దమ్మపేట,ఏజెన్సీ,జూన్,26,ప్రభాతవార్త ;**
వర్షకాలంలో వ్యాప్తిచెందే సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మణిదీప్ అన్నారు.ఆయన మాట్లాడుతూ అరోగ్యం,పరిశుభ్రత పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని,వర్షకాలంలో విజృంబించే విష జ్వరలు వ్యాప్తి చెందకుండా ఇంటి పరిసర ప్రాంతలను పరిశుభ్రాంగా ఉంచాలన్నారు.వర్షకాలం సీజన్లో కొత్త నీరు త్రాగటం వలన అరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం సహజంగా ఉంటుందని,అరోగ్య రీత్య సమస్య అనిపిస్తే వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స తీసుకోవాలని సూచించారు.చీకటి వేళల్లో విషపురుగులు తిరిగే ప్రమాదం పొంచి ఉందని చిన్న పిల్లలను బయటకు రాకుండా జాగ్రత్తపడలన్నారు.

### సీజనల్ వ్యాదుల పట్ల జాగ్రాతలు...

ఆహారం తీసుకునే ముందు డెట్టల్ లేదా సబ్బుతో చేతులను శభ్రం చేసుకోవాలి,వేడి వేడి ఆహారం మాత్రమే తీసుకోవాలి,ఇంటి పరిసరప్రాంతాల్లో మురుగు నీరు నిలువ లేకుండా చూసుకోవాలి,పిచ్చి మొక్కలను తోలగించాలి,మంచి నీరు వేడి చేసి త్రాగాలి,దోమ తెరలనుఉపయోగించాలి,గుంతలలో నీరు నిల్వలేకుండా చూడాలని నీరు నిల్వఉంటే దోమ వ్యాప్తి చేంది మలేరియా,టైఫయిడ్ ,కామెర్లు, డెంగ్యు, వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని వ్యాదుల బారిన పడకుండా ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మణిదీప్ సూచించారు.

## అంగన్‌వాడీ టీచర్‌లకు శిక్షణా తరగతులు



**దమ్మపేట, జూన్ 26 ప్రభాతవార్త:**
జాతీయ నూతన విద్యా విధానంపై మండల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్‌లకు ఐసిడిఎస ఆధ్వర్యంలో బుధవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. మండలంలోని మల్లారం రైతువేదిక వద్ద జరిగిన కార్యక్రమంలో 2020 నూతన విద్యా విధానంలో భాగంగా పూర్వ ప్రాధమిక విద్య, పిల్లల సమగ్ర అభివృద్ధి మరియు సస్యరక్షణను పెంపొందించుట గురించి ప్రాజెక్టు పరిధిలోని మల్లారం, మల్కారం సెక్టార్‌ల అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ నూతన విద్యావిధానాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు చేయాలని సిడిపిఓ జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ సూపర్‌వైజర్‌లుగా జె వరలక్ష్మి, ఈ మాధవి, సూపర్‌వైజర్‌లు బి శ్రీదేవి, బి సాలమ్మ, జె హైమావతి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కె వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారెకు గిరిజన ఉపాధ్యాయుల వినతి



**అశ్వారావుపేట రూరల్, జూన్ 26 ప్రభాతవార్త:**
గిరిజన సంక్షేమ శాఖ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న తెలుగు, హిందీ భాషోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ గిరిజన సంక్షేమ పండిత పిఇటి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ప్రవేశపెట్టడం సంతోషించదగ్గ విషయమే అయినప్పటికి అందులో పనిచేస్తున్న భాషా పిండితులను, వ్యాయామ ఉపాధ్యాయులను చేర్చక పోవడం బాధాకరమని అన్నారు. వారిని కూడా అప్‌గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలన్నారు. అదే విధంగా ముంపు ప్రాంతాల నుండి వచ్చిన సూపర్ న్యూమరరీ ఉపాధ్యాయులను కూడా సాధారణ బదిలీల్లో భాగస్వామ్యం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చిట్టిబాబు, హరికిషన్, జి రవి, దాసు, మోహన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతంలో గేదెలు మృతి

**దమ్మపేట, జూన్ 26 ప్రభాతవార్త:**



విద్యుత్‌ఘాతానికి గురై పాడి గేదెలు మరణించిన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని ముష్టిబండ గ్రామ శివారులో మేతకు వెళ్ళిన గేదెలు సమీపం 11కెవి వైర్‌లు తెగిపడటంతో వాటిని తాకిన రెండు గేదెలు అక్కడికక్కడే మరణించాయి.

## మత్తు పదార్థాల వాడకంతో జీవితం చిత్తు

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 26, ప్రభాతవార్త**
మత్తు పదార్థాల వాడకంతో జీవితం చిత్తవుతుందని, యువత మత్తుపదార్థాలకు, మాదక ద్రవ్యాలకుదూరంగా ఉండాలని ఎ.ఎస్సై అంజయ్య అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిరోదము మరియు అక్రమ రవాణావ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులచేఅవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలని, మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు విద్యార్థులు, ప్రజలు సహరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఎ.ఎస్సై సర్ధార్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## మత్తుపదార్థాలపై అవగాహన ర్యాలీ



**దమ్మపేట, జూన్ 26 ప్రభాతవార్త:**
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రం దమ్మపేటలో గంజాయి మరియు మత్తు పదార్థాల వాడకం, రవాణా నిషేదంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె



ఆదినారాయణ పాల్గొన్నారు. మండలంలోని పలు పాఠశాలల నుండి విద్యార్థులు హాజరు కాగా ప్లకార్డులతో ప్రధాన వీధులలో నిర్వహించిన ర్యాలీలో జారె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కాలంలో యువత చెడు వ్యసనాల బారిన పడి జీవితాలను చిన్నిభిన్నం చేసుకుంటున్నారని అన్నారు. మత్తు పదార్థాలు, మద్యపానానికి, గంజాయికి దూరంగా ఉండాలని అప్పుడే మన కుటుంబంతో పాటు సమాజం బాగుంటుందని నియోజకవర్గ ప్రజలు చెడు వ్యసనాల జోలికి వెళ్ళకుండా కుటుంబానికి అండగా నిలబాలని ఆకాంక్షించారు. అనంతరం సిఐ జితేందర్ మాట్లాడుతూ గంజాయి సేవించినా లేదా రవాణా చేసినా కఠినమైన శిక్షలు విధిస్తామని చెడు వ్యసనాల జోలికి పోకుండా క్రమశిక్షణగా జీవించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, మత్తు పదార్థాల నిషేదంపై కఠినంగా వ్యవహరించానికి కొత్త విభాగాన్ని టిజిఎన్ఎబి తీసుకొచ్చిందని ముందు రోజుల్లో మరింత కఠినంగా వ్యవహరించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కావున యువత వీటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద , ఎస్ఐ సాయి కిషోర రెడ్డి, నాయకులు, ప్రజలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమెరికన్ కెమికల్ సొసైటీ మెంబర్‌గా మండల వాసి

**దమ్మపేట, జూన్ 26 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని నాగుపల్లి గ్రామానికి చెందిన పెంకే విజయ్‌బాబు అమెరికన్ కెమికల్ సొసైటీ మెంబర్‌గా నియమితులయ్యారు. మండలానికి చెందిన ఆయన ఉన్నత చదువులు చదివి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ క్రమంలో రసాయన శాస్త్రంలో పిహెచ్‌డి (2016)లో అవార్డు అందుకున్న ఆయన ఇజ్రాయిల్ దేశంలో పోస్ట్ డాక్టోరల్ ఫెలో(పిడిఎఫ్)గా 2016-2018లో పనిచేసి తిరిగి ఇండియా వచ్చి వివిధ మల్లి నేషనల్ ఫార్మా కంపెనీస్‌లో పనిచేశారు. ప్రస్తుతం ప్రిన్సిపాల్ సైంటిస్ట్‌గా ఆయన పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా 2023లో లండన్ నుండి ప్రెస్టీజిఎస్ రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ మెంబర్‌గా కూడా సెలెక్ట్ అయ్యారు. ప్రస్తుతం యుఎస్ఎ ద్వారా వచ్చిన ఈ మెంబర్ షిప్ డాక్టర్ విజయ్ యొక్క రీసర్చ్ కెరీర్స్‌కి ఎంతగానో ఉపయోగ పడుతుందని పలువురు అభిప్రాయ పడుతూ ఆయన ఎంపిక పట్ల సంతోషం వ్యక్తం



# పోలీస్ బాస్‌గా అనతికాలంలోనే మార్క్ చాటుకున్న సిపి సునీల్ దత్

## ఎస్‌బీ, ఇంటిలిజెన్స్,టాస్క్‌ఫోర్స్ శాఖలను పటిష్టం చేసిన నేర్పరి

**కమిషనరేట్ పరిధిలో అక్రమాలకు అడ్డుకట్ట**

**గంజాయి, జూదం, ఇసుక, ఆన్‌లైన్ మోసాలకు చెక్**

**పోలీస్ ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకుంటున్న సీపీ సునీల్ దత్**





**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**
కనిపించే మూడు సింహాలు చట్టానికి, న్యాయానికి, ధర్మానిక ప్రతిరూపాలైతే కనిపించని ఆ నాలుగో సింహమేరా పోలీస్... పోలీస్ స్టోరీ సినిమాలో ప్రఖ్యాత నటుడు సాయికుమార్ పలికిన ఈ డైలాగ్ ఎంత సంచలనమో చెప్పక్కరలేదు. సరిగ్గా అదే తరహాలో తాను ఖమ్మం పోలీస్ కమీషనర్‌గా బాధ్యతలు తీసుకున్న నాటి నుండే తనదైన శైలిలో అక్రమార్కుల పాలిట సింహ స్వప్నమై, అసాంఘిక శక్తుల పాలిట సింగమై తప్పుడు గాళ్లను ఏరిపారేస్తు న్నారు. గత ఐదేండ్లుగా అధికార అహం కారంతో తమకు ఎదురేలేదని విరవీగి మాఫియా గాళ్ల భరతం పట్టి వారి అక్రమాలను సమా జానిక చూపి, చట్ట ముందు దోషులుగా తేల్చా రు. అంతే కాదు తప్పుడు పనులు చేసేవారు ఎంతటి వారైనా వారికి శ్రీకృష్ణ జన్మస్థానవేం శరణ్యమని చేసి చూపిస్తున్నారు. ఖమ్మంలో సీపీగా సునీల్ దత్ బాధ్యతలు తీసుకున్న వెనువెంటనే బంగ్లాదేశస్తులు ఎలాంటి అనుమతి లేకుండా వలస కూలీలుగా దేశంలోకి చొరబడిన నలుగురిని ఖమ్మంలో స్థిరపడిన విషయాన్ని విచారణలో గుర్తించారు. ఈ నలుగురు ఇక్కడి వారినే వివాహం చేసుకుని ఆదార్‌కార్డుల నమోదుకు నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేసుకున్న విషయాన్ని బట్ట బయలు చేసి వారిని జైలుకు పంపారు. ఉన్న తాధికారుల ఆదేశాలను తూచ తప్ప కుండా పాటిస్తూ తన పోలీస్ మార్కుతో స్పెషల్ బ్రాంచ్, ఇంటలిజెన్స్, టాస్క్‌ఫోర్స్ బృందాలను సమ్వయ పరుస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో శభాష్ పోలీస్ అనిపించుకుంటూ నిఘా వ్యవస్థలో దూసుకుపోతున్న ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ సక్సెస్ జర్నీపై ప్రభాతవార్త అందిస్తోన్న ఓ ప్రత్యేక కథనం....

**– కమిషనరేట్ పరిధిలో అక్రమాలకు అడ్డుకట్ట –**

ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఇటీవల పెద్ద ఎత్తున ఇసుక మాఫియా వేళ్లానుకుని వందల కోట్ల విలువైన ఇసుకను ఖమ్మం, కృష్ణా, భద్రాద్రి జిల్లాలోని పలు ఇసుక రీచ్‌ల నుండ యదేచ్ఛగా హైదరాబాద్, నల్గొండ, తదితర ప్రాంతాలకు తరలించిన కేటుగాళ్లకు ఇటీవల ఖమ్మం సీపీగా సునీల్‌దత్ బాద్యతలు తీసుకున్న తరువాత చెక్ పెట్టారు. ఇసుక మాఫియాలో అరితేరి మాజీ మంత్రి అండదండలతో డాన్‌లా చెలామణి అయిన “వాసు” చేసిన అక్రమాలపై నిగ్గు తేల్చి అతని అగడాలకు సంకెళ్లు వేశారు. అంతేకాదు చట్టం ముందు నిలబెట్టి అతన్ని జైలుకు పంపారు. చట్టం ముందు అందరూ సమానమేనని నిరూపించిన సీపీ సునీల్‌దత్ పోలీస్ మార్క్‌ను చాటుకున్నారు. ఖమ్మం జిల్లా నుండ అనేక ఏండ్లుగా ఆంద్రాలోకి కాకినాడ పోర్ట్‌కు, విశాఖ పోర్ట్‌కు తరలించి అక్కడి నుండి దాదాపు 12 దేశాలకు తరలిస్తున్న పీడీ ఎస్ బియ్యం దళారులను, రేషన్‌బియ్యం మాఫియా పెద్దలకు అరదండాలు వేశారు. దాదాపు ఆరు నెలలుగా పిడిఎస్ బియ్యం రవాణా నిలిచిపోయేలా చేశారు. దీంతో పాటు ఇటీవల జిల్లాలో పనిచేసిన ఇద్దరు సిఐలు సిహెచ్ శ్రీధర్, వెంకటేష్‌పై వచ్చిన అక్రమాలపై ఐజి ఏవి రంగనాథ్ ఆదేశాలతో తన వంతుగా నిక్కచ్చిగా విచారణ నిర్వహించి సొంత శాఖలో కలుపుమొక్కల్లా మారిన ఇద్దరు సిఐల అవినీతిని పూస గుచ్చినట్టుగా ఐజికి నివేదించడమే కాకుండా ఆ ఇద్దరు సిఐలు సస్పెండ్ అయ్యేలా తన నిఖార్సయిన పోలీసింగ్‌ను జిల్లాకు పరిచయం చేశారు.

**– గంజాయి, జూదం, ఇసుక, ఆన్‌లైన్ మోసాలకు చెక్ – పోలీస్ స్టేషన్‌లపై నిఘా**

జిల్లాలోని పోలీస్ స్టేషన్లపై గట్టి నిఘాను ఏర్పాటు చేశారు. స్పెషల్ బ్రాంచ్ నిఘా వ్యవస్థలతో స్టేషన్‌లలోని సిబ్బంది... స్టేషన్ అధికారుల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ప్రధానంగా స్టేషన్‌కు వచ్చే బాధితులు ఫిర్యాదు దారుల ఎడల సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచిస్తున్నారు. క్రమం తప్పకుండా సెట్, వీడియో కాన్ఫరెన్స్‌లను నిర్వహిస్తూ ఘాడి తప్పుతున్న సెట్, వీడియో కాన్ఫరెన్స్‌లను నిర్వహిస్తూ ఘాడి తప్పుతున్న పోలీస్ సిబ్బందిని స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. క్రైమ్ మీటింగ్‌లలో అంతర్గతంగా వారి పనితీరును సమీక్షిస్తూ దారికి రాని వారికి మోమోలు సైతం జారీ చేస్తున్నారు. ప్రతి సోమ, గురువారాల్లో ఖమ్మంలోని సిపి కార్యాలయంలో గ్రీవెన్స్‌డే మాత్రమే ఉండేది. కానీ సునీల్‌దత్ మాత్రం ప్రతి రోజు తాను అందుబాటులో ఉన్న సమయంలో బాదితుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తూ, అర్జీదారులకు జవాబుదారితనంగా ఉంటు న్నారు. ఫిర్యాదులను స్వీకరిస్తూ ఆయా పోలీస్ స్టేషన్ అధికారులకు ఫిర్యాదుదారుల అర్జీలను ఫార్వార్డ్ చేస్తూ కేసు స్టడీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ బాధితులకు న్యాయం చేయడం బాధ్యతగా తీసుకున్నారు.

జిల్లాలో గంజాయి, జూదం, ఆన్‌లైన్ మోసాలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా వారికి తన శాఖ ద్వారా భరోసా కల్పించిన సీపీ సునీల్‌దత్ ఇలాంటి అక్రమాలకు ఎక్కడిక్కడ కట్టడి చేశారు. ప్రధానంగా ఒరిస్సా,చత్తీస్‌ఘడ్ ప్రాంతాలైన బీజాపూర్, సుక్మా,కుంట, దంతెవాడ తదతర ప్రాంతాలతో పాటు ఏపికి సరిహద్దులో ఉన్న ఎటపాక, నెల్లిపాక తదితర ప్రాంతాల నుండి నిత్యం రవాణా అవుతున్న గంజాయికి సిపి సునీల్‌దత్ అడ్డుకట్ట వేయగలిగారు. ప్రధానంగా ఎగువ రాష్ట్రాల నుండి గంజాయి రవాణా కాకుండా తన పరిధిలోని 25పోలీస్ స్టేషన్లు, ఒక మహిళా పోలీస్ స్టేషన్, ఒక ట్రాఫిక్, మరో సిసిఎస్ పోలీస్ స్టేషన్‌లలో పనిచేస్తున్న ఎ లీ స్ సిబ్బందిని, అధికారులను ఎప్పటికప్పుడు సమన్వయ పరుస్తూ, అక్రమార్కులపై ప్రత్యేక నిఘా ఉంచి శాంతిభద్రతలను అదుపులో ఉంచగలిగారు. ఇటీవల ఖమ్మం లో బీఆర్ఎస్ నాయకులుగా చెలామణి అయిన వారు కొందరు తమ అధికార దుర్వినియోగంతో ప్రభుత్వ స్థలాలను అక్రమించి దొడ్డిదారిన పట్టాలు చేయించుకుని రూ.వందల కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములు మింగిన వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టి వారిని జైలుకు పంపారు. దీంతో సిపి సునీల్ దత్ రంగ ప్రవేశంతోనే పోలీస్ బాస్ అంటే ఇలా ఉండాలని నిరూపించారు. ప్రభుత్వం తనపై ఉంచిన బాధ్యతను కర్తవ్యాన్ని అంత:కరణ శుద్ధితో నిర్వర్తిస్తున్నారు.

**– ఇసుక అడ్డదారులకు చెక్ –**

భద్రాద్రి జిల్లాలోని మణుగూరు, పినపాక, భద్రాచలం ఇదే జిల్లాకు అనుకుని ఉన్న వరంగల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల సరిహద్దు గుండా ప్రవహిస్తున్న గోదావరి తీరం వెంట అనేక ఏండ్లుగా సాగుతున్న ఇసుక రీచ్‌ల్లోని మాఫియాకు ఖమ్మం జిల్లా నుండే హైద్రాబాద్ తదితర ప్రాంతాలకు ఇసుకను రవాణా చేసే అవకాశం ఉంది. ఇలాంటి వారి పట్ల సిపి సునీల్‌దత్ తనదైన మార్క్‌తో ఇసుకను అక్రమపద్దతుల్లో తరలించుకు పోకుండా తన మూడంచెల సిబ్బందితో ఎక్కడిక్కడ చెక్ పెట్టారు. ఫలితంగా ఇసుక మాఫియాకు తెరపడింది. విర్రవిగిన కొందరికి చిప్పకూడు తినిపించి తప్పు చేస్తే సహించమని తనదైన శైలిలో చెప్పకనే చెప్పారు. వీటితో పాటు ఆన్‌లైన్ జూదాన్ని కూకటివేళ్లతో పెకిలించే చర్యలకు ఉపక్ర మించారు. బియ్యం అక్రమ రవాణాను నిరోధించి అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరు గెత్తించారు. ఖమ్మం పోలీస్ కమీషనరేట్‌కు వచ్చిన అనతికాలంలోనే అందరి మన్ననలు అందుకుంటూ ఉన్నతాధికారుల సూచనలు, సలహాలతో ఉత్తమ పోలీసింగ్ వ్యవస్థను నడిపిస్తున్నారు.

# 28న మెగా జాబ్ మేళా

**60 కంపెనీల తరపున కూసుమంచిలో నిర్వహణకు కసరత్తు**

**5000 మందికి ఉద్యోగ కల్పన లక్ష్యం**



**కూసుమంచి, జూన్ 26, ప్రభాతవార్త:**
ఉన్నత విద్యను అభ్యసించి కొలువులు రాక ఇబ్బందిపడుతున్న నిరుద్యోగుల పక్షాన రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా నిలిచారు. వారికి కొలువుల కల్పనే లక్ష్యంగా మెగా జాబ్‌మేళాను నిర్వహించబోతున్నారు. గతంలో టీజీఎస్టీఈపి చైర్మన్‌కు మంత్రి లేఖ రాసి ఉద్యోగాలు కల్పించాల్సిన ఆవశ్యకతను వివరించగా స్పందించిన సంస్థ భారీ స్థాయిలో నిర్వహించేందుకు సన్నద్ధమైంది.

**– జిల్లా యువజన క్రీడల శాఖ ఆద్వర్యంలో–**

ఈ నెల 28వ తేదిన కూసుమంచిలోని బివిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 10గంటల నుంచి ఈ మెగా జాబ్‌మేళాను నిర్వహించనున్నారు. ఇందుకోసం 60కుపైగా కంపెనీల ప్రతినిధులు హాజరై 5000 మందికి పైగా అభ్యర్థులను ఎంపిక చేసి ఉద్యోగాలు కల్పించనున్నారు. 7వ తరగతి నుంచి మొదలు 10వతరగతి, ఇంటర్మీడియట్, బీఫార్మసి, ఎంఫార్మసి, బిటెక్, ఎంటెక్, ఎంబిఏ, ఎంసిఏ, పిజి విద్యార్హత వరకు వారి స్థాయిలో తగిన కొలువులు చూపనున్నారు. 18 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన వారు అర్హులని సంస్థ పేర్కొంది.

**విభిన్నరంగాల్లో అనేక అవకాశాలు**

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న ఈ జాబ్‌మేళాలో డ్రైవర్ మొదలు, ప్రతిష్టాత్మక కంపెనీల్లో అనేక ఉద్యోగాలు లభించనున్నాయి. ఫార్మా కంపెనీలు,ఐటి విభాగం, మార్కెటింగ్ తదితర రంగాల్లో అభ్యర్థుల అర్హతను బట్టి ఉద్యోగాలు ఇవ్వనున్నారు. ఇంత భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు ఏర్పాటు జరుగుతుండడంతో నిరుద్యోగ అభ్యర్థులు వారి తల్లిదండ్రులు మంత్రి పొంగులేటి చొరవ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మెగాజాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం, జూన్ 26, ప్రభాతవార్త:**
ఈ నెల 28న శుక్రవారం పాలేరులో చేపట్టే మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్ తెలిపారు. బుధవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మెగా జాబ్ మేళాకు సంబంధించి రూపొందించిన పోస్టర్‌ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర యువజన సర్వీసులు, టిజిఎస్‌టిఇపి హైద్రాబాద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కూసుమంచి మండలం పాలేరులోని బివిరెడి ఫంక్షన్‌హాల్లో శుక్రవారం ఉదయం 10.00గంటల నుండి జాబ్‌మేళా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఫార్మా, ఐటి, మార్కెటింగ్, హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్, కాల్ సెంటర్, డాటా ఎంట్రీ ఆపరేటర్, అడ్మినిస్ట్రేషన్, రియల్ ఎస్టేట్, రిటైల్ హౌజ్‌కిపింగ్, స్టోర్ మేనేజర్, డెలవరిబాయ్, వెల్డర్, ఫిట్టర్, చెఫ్ డ్రైవర్ మొదలగు విభాగాల్లో ఏమీ చదువుకొని వారు మొదలుకొని పిజి అర్హతలు కలిగిన యువతి యువకులు ఇట్టి జాబ్‌మేళాలో పాల్గొనవచ్చని ఆయన అన్నారు. ప్రాముఖ్యత కలిగిన 65కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొని 5000కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని అదనపు కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఫార్మ్.జిఎల్ఇ లింక్ ద్వారా కాని లేదా క్రింద పోటోలోని క్యూఆర్‌కోడ్‌ను కానీ స్కాన్ చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు హెల్ప్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు హెల్ప్‌లైన్ నెంబర్లు 8886711991, 9642333668లను సంప్రదించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్‌రెడ్డి, జిల్లా విద్యాధికారి ఇ.సోమశేఖరశర్మ, జెడ్పి సిఈవో ఎస్.వినోద్ అధికారులు తదితరులు ఉన్నారు.

## హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**ఖమ్మం,జూన్ 26, ప్రభాతవార్త:**
బుధవారం అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ స్థానిక ముస్తఫానగర్‌లోని బిసి వెల్ఫేర్ బాలుర సంక్షేమ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంక్షేమ హాస్టల్స్‌ను ఆసాంతం పరిశీలించిన అదనపు కలెక్టర్ హాస్టల్‌లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులు ఏ తరగతి చదువుతున్నారు. పాఠశాలలో తరగతులు ప్రారంభమయ్యాయా, పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ అందించారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, బోజన వివరాలను విద్యార్థుల నుంచి తెలుసుకున్నారు.
హాస్టల్‌లో అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడిగుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం హాస్టల్స్‌లో స్టాఫ్ టైం టేబుల్ వివరాలను, బాయ్స్ హాస్టల్‌లోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం వంట చేసే ప్రాంతాలను పరిశీలించారు. స్టోర్స్‌లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ అన్నారు.

## వైకుంఠదామంను సందర్శించిన మేయర్



**దహన సంస్కారంలో నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు**

**-మేయర్ పునుకొల్లు నీరజ**

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 26, ప్రభాతవార్త:**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ప్రకాష్‌నగర్ మున్నేరు వద్ద వున్న వైకుంఠదామాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ సందర్శించారు. ప్రభాతవార్తలో ప్రచురితమైన దంపింగ్‌యార్డ్‌ను తలపిస్తున్న వైకుంఠదామం అనే కథనాన్ని ఈనెల 24న ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. దీనికి స్పందించిన మేయర్ నీరజ బుధవారం ప్రకాష్‌నగర్ వైకుంఠదామాన్ని ఆమె పరశీలించారు. స్థానికులకు ఇబ్బందులు కలిగే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని దహన సంస్కారాలు చేసే క్రమంలో మృతదేహాలను ఖననం చేయరాదని, ఎవరైనా బొందలు తీసి నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైకుంఠదామంలో ఉన్న గదిని కొందరు వ్యక్తులు వారి అవసరాల కోసం ఇంటి మాదిరిగా వాడుకుంటున్నారని ఇది సరైందికాదని, తక్షణమే ఆ గదిని ఖాళీ చేయాలని హెచ్చరించారు. జవాన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని కొందరికి అనుకూలంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అందుకు మున్సిపల్ సిబ్బంది వైకుంఠదామం వ్యవహారంలో నిఘా ఉంచాలని ఆమె సూచించారు. గతంలో వచ్చిన వరదలకు వైకుంఠదామం ధ్వంసమై అసౌకర్యంగా ఉన్నందున పాడైన పంపుమోటరు, వరదలకు కొట్టుకుపోయిన గేట్లు, ముఖద్వారం, టాయిలెట్స్ డోర్ లేకపోవడం, స్థానాల పంపులు, ఖననం చేయు స్థలం, చుట్టూ కాంపౌండ్ గోడ మొదలగునవి నగర ప్రజలకు అందుబాటులో తేవాలని ఇంజనీరింగ్ అధికారులతో అంచనాలు వేయించి త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని, పేరుకుపోయి పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని సహాయ కమీషనర్‌కి ఆదేశించారు. దహన సంస్కారం కార్యక్రమంలో కార్పొరేషన్ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మివెంకన్న, డిఇ మాధవి, ఏఇ నవ్యజ్యోతి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పథకంలో గోల్ మాల్



**విచారణ సంస్థలకు చేరిన జాబితా**

**అక్రమార్కులపై బిగుస్తున్న ఉచ్చు .....!**

**సత్తుపల్లి, ప్రభాతవార్త:**
గొర్రెల పథకం పేరుతో సత్తుపల్లి నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులు ఓ పథకం ప్రకారం సంబంధిత శాఖ వైద్యులే తెర వెనుక ఉండి నడిపించిన ఈ నిధుల స్వాహా అధికారులు, మధ్య దళారుల మధ్య విభేదాలు రావడంతో ఈ పథకం నియోజకవర్గంలో నిరుపయోగమైందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ పథకం కింద 2017-18 లో నియోజకవర్గంలో 3503 యూనిట్లు మంజూరు కాగా, యూనిట్‌కు 1 లక్షా 25 వేల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసింది. యూనిట్‌కు 21 గొర్రెల చొప్పున తెలంగాణ గొల్ల కురుములకు ఆంధ్రాలోని తుని, అన్నవారం, నర్సీపట్నం ప్రాంతాల్లోనే ఈ గొర్రెలను కొనుగోలు చేయాల్సి వుంది. ఈ యూనిట్ల తీరు తెన్నులు, కథ కమామిసు గురించి వార్త దిన పత్రికలో వరుస కథనాలతో ఇవ్వడం జరిగింది. వీటి గురించి మరలా వివరించాల్సిన పని లేదు. ఈ కథనాలకు స్పందించిన జిల్లా కలెక్టర్, పశువైద్యశాఖ జాయింట్ డైరెక్టర్‌లు నియోజకవర్గంలోని పశువైద్యులకు ఇప్పటికే నోటీసులు ఇవ్వడం జరిగింది. కోటి కాదు రెండు కోట్లు కాదు ఏకంగా రూ. 32 కోట్ల రూపాయలు బాధ్యత కలిగిన ఆ శాఖ అధికారులే ఈ నిధులు స్వాహా చేశారనే ప్రచారం జరగడంతో ఇట్టిశాఖ అధికారుల తీరుపై ఈడిఎంఫోర్స్‌మెంట్ శాఖ మరియు విజిలెన్స్ అండ్ ఏసిబి శాఖల చేతికి ఈ గొర్రెల జాబితా నివేధికలో చేరుకున్నాయి. రాష్ట్రంలో ఈ పథకం కింద రూ. 700 కోట్లు నిధులు స్వాహా అయినట్లు తేలడంతీ ఈడి ఎంఫోర్స్‌మెంట్ రంగంలోకి దిగడంతో ఈ పథకం నిధులు దుర్వినియోగంపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ నడస్తుంది. ఈ పథకం నిధులు స్వాహా సత్తుపల్లి నియోజకవర్గంలో కూడా జరిగినట్లు ప్రచారం జరగడం అందుకు బాధ్యులైన వారి యొక్క జాబితాలను పై విచారణ సంస్థల చేతికి చిక్కడంతో ఎరక్కపోయి ఇరుక్కుపోయామని బాధ్యులు ఎవరికి వారే ఇప్పటి నుండి రాజకీయ పైరవీలు మొదలు పెట్టడం విశేషం.

**మండలాల వారిగా మంజూరైన యూనిట్లు : -**

నియోజకవర్గంలో ఐదు మండలాల్లో 80 గ్రామాల్లో 3503 యూనిట్లు మొదటి దశలో మంజూరైయ్యాయి. మండలాల వారిగా వేంసూరు, పెనుబల్లి మండల్లాలోని గ్రామాల్లో మంజూరైన యూనిట్ల వివరాలను మంగళవారం వార్త దినపత్రికలో ప్రచురితమవడం జరిగింది. మిగతా మూడు మండలాల్లో గ్రామాల వారిగా మంజూరైన యూనిట్లు. సత్తుపల్లి మండలంలో 11 గ్రామాల్లో 391 యూనిట్లు మంజూరైనాయి. కిష్టారం 51, రేజర్ల 11, కాకర్లపల్లి 54, నారాయణపురం 16, బేతుపల్లి 44, బి. గంగారం 63, పాకలగూడెం 22, రామానగరం 12, సిద్దారం, సధాశివునిపాలెం 11, తుంబూరు 107 యూనిట్లు చొప్పున మంజూరైయ్యాయి. కల్లూరు మండలంలో 17 గ్రామాల్లో 671 యూనిట్లు మంజూరైయ్యాయి. పాయపూర్‌లో 19, లింగాలలో 12, చంద్రుపట్ల 63, ఎన్నవెల్లి 52, రఘునాథగూడెం 11, లక్ష్మీపురం 7, పెద్దకోరుకొండి 11, పేరువంచ 65, చెన్నూరు 101, నారాయణపురం 28, ముచ్చారం 51, ఎర్ర బంజర 22, కల్లూరు 104, చిన్న కోరుకొండి 61, తాళ్లూరు 1, తెలగాల 32, బత్తుపల్లి 34 మందికి చొప్పున మొత్తం 674 మందికి యూనిట్లు మంజైరైనాయి. తల్లాడ మండలంలో 15 గ్రామాల్లో 397 మందికి మంజూరైయ్యాయి. రంగం బంజర్ 21, తలకుడుం 20, తల్లాడ, నారాయణపురం 58, రేజర్ల 31, కొత్త వెంకటగిరి 7, గొల్లగూడెం 8, పిల్లుపాడు 45, మిట్టపల్లి 28, గోపాలపేట 13, మొద్దునూరు 23, తెలగారం 6, రామానుజవరం 13 చొప్పున 397 యూనిట్లు ఈ మండలంలో మంజూరైయ్యాయని అధికారుల లెక్కలు చెబుతున్నాయి. కానీ పై మండలాల్లో లబ్దిదారులకు ఇచ్చిన గ్రామాలలో ఏ ప్రదేశంలో కూడా ఒక్క గొర్రె ఉన్న దాఖలాల్లేవని ఈ గొర్రెల మాయా జాలాన్ని పైన తెలిపిన సంస్థలు చేపట్టే సమగ్ర విచారణలో బహిర్గతం కానున్నాయి.






# సింగరేణి ప్రైవేటీకరణకు సహకారం మానుకోవాలి

**- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో అధికారులు పరోక్షంగా ప్రైవేటీకరణకు అందిస్తున్న సహకారాన్ని మానుకోవాలని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి వై.రాంగోపాల్ అన్నారు. ఆయన బుధవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో ఆపరేటర్లు లేరని, ఉత్పత్తిపై



ప్రభావం పడుతుందని అధికారులు సింగరేణి ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారాన్ని అందిస్తూ పరోక్షంగా ప్రైవేటీకరణ దిశగా అడుగులువేస్తున్నారని, ఇది సరైన పద్ధతికాదని అన్నారు. దీనిని పూర్తిగా ఏఐటీయూసీ వ్యతిరేకిస్తుందన్నారు. ఏరియాకు ఎవరూ ఆపరేటర్లు రావడంలేదని, మిషనరీ సరిగ్గా నడవడం లేదని, ఉత్పత్తి తక్కువగా వస్తుందని కొందరు అధికారులు కల్పితాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ప్రతీ సంవత్సరం వార్షిక లక్ష్యాలను అధిగమిస్తున్నప్పటికీ ఉన్నతాధికారులకు తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని అన్నారు. ప్రైవేటీకరణను మానుకోకుంటే పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఏఐటీయూసీ నాయకులు రామనర్సయ్య, మేకల ఈశ్వర్, పుల్లారావు, నాగరాజు, సురేందర్, గంగాధర్‌రావు, సుబానీ పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**- మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీలో డీఎస్పీ రవీందర్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26 :*



యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమరవాణాకు వ్యతిరేకంగా ప్రతిఒక్కరు పోరాడాలని మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలో పోలీస్, రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మాదరద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గంజాయితో పాటు మాదకద్రవ్యాల అక్రమరవాణాను ప్రతిఒక్కరు అడ్డుకోవాలన్నారు. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అనేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తొలుత ఆయన జెండాఊపి ర్యాలీని ప్రారంభించారు. మణుగూరు సురక్షాబస్టాండ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎఫ్‌డీవో సయ్యద్ మక్సూద్, తహశీల్దార్ రాఘవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి, మణుగూరు, అశ్వాపురం, ఏడూళ్లబయ్యారం సీఐలు సతీష్‌కుమార్, కరుణాకర్, అశోక్‌రెడ్డి, ఎస్సైలు ప్రసాద్, సురేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను పరామర్శించిన మంత్రి తుమ్మల

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం మణుగూరులో ఎమ్మెల్యే పాయంను కలిసి పరామర్శించారు. తొలుత రాములమ్మ చిత్రపటానికి పూలమలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మణుగూరు, అశ్వాపురం, పినపాక మండలాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంకు సీఎం పరామర్శ

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26 :*



రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఫోనులో పరామర్శించారు. ఇటీవల పినపాక ఎమ్మెల్యే పాయం మాతృమూర్తి రాములమ్మ అనారోగ్యంతో మరణించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నందున దశదిన కర్మలకు హాజరుకాలేకపోతున్నానని ఫోన్ చేసి ఎమ్మెల్యే పాయంను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సింగరేణి జీఎంలకు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో ఈ నెల పదవీవిరమణ పొందనున్న జీఎం(సీహెచ్‌పీ) సీహెచ్.నవీన్‌కుమార్‌ను, మణుగూరు ఏరియాకు తొలిసారిగా విచ్చేసిన జీఎం(స్టోర్స్) పి.ఎలీషాలను ఏరియా అధికారులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, అధికారులు డి.శ్యాంసుందర్, డి.వెంకటేశ్వర్లు, వెంకటరమణ, ఎస్.రమేష్, కె.వెంకట్రావు, శ్రీనివాసమూర్తి, అనురాధ, జె.శ్రీనివాస్, అబ్దుల్‌షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ సకిని రామచంద్రయ్యకు నివాళులర్పించిన మంత్రి తుమ్మల

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26 :*



మణుగూరు మండలం బావికూనవరం గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందడంతో బుధవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి కుటుంబసభ్యులను పరామర్శించి, పద్మశ్రీ సకిని రామచంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పద్మశ్రీ సకిని రామచంద్రయ్య మృతిచెందడం చాలా బాధాకరమైన విషయమని, గత ప్రభుత్వం ఆయనకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం దారుణమన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్‌కు ఫోన్‌చేసి రామచంద్రయ్యకు సంబంధించిన ఫైల్ రెడీచేసి అందజేయాలని, ఆ ఫైల్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ద్వారా న్యాయం చేసే విధంగా చూస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రుల పర్యటన

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26 :*

నేడు మణుగూరు మండలంలో రాష్ట్ర మంత్రులు డిప్యూటీసీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్‌అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి రాములమ్మ దశదిన కర్మలలో పాల్గొని వారి కుటుంబసభ్యులను పరామర్శించనున్నారు. అనంతరం మణుగూరు మండలంలోని బావికూనవరం గ్రామంలోని పద్మశ్రీ సకిని రామచంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించనున్నట్లు ఎమ్మెల్యే పాయం బుధవారం తెలిపారు.

## దుబ్బలోనే విత్తుకుంట్రు

**ఒకట్రెండు వర్షాలకే పత్తి విత్తనాలు వేస్తున్న రైతులు**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



ఈ ఏడాది తొలకరికే చాలా మంది రైతులు పత్తి విత్తనాలు వేస్తున్నారు. తొలకరి వర్షాలు ప్రారంభమై పొలాలు పధును కావడంతో రైతులు పత్తి పంట సాగుకు శ్రీకారం చుట్టారు.. బుధవారం మండలంలోని తాటిగూడెం, మోతె గ్రామాల్లో రైతులు పత్తి విత్తనాలు నాటుతున్నారు. విత్తనాలు నాటిన తరువాత రెండు మూడు రోజుల్లో వర్షం వస్తే పత్తి బాగా మొలకెత్తుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కమనీయం ... రమణీయం .. రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది శ్రీకాంత్ కృష్ణమాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# నేడు జిల్లాలో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, మంత్రుల పర్యటన

కొత్తగూడెం కలెక్టరేట్, (ప్రభాతవార్త): డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క నేడు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో డిప్యూటి సీఎం కొత్తగూడెంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు గోదావరి వరదలు - ముందస్తు జాగ్రత్తలపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నారు. డిప్యూటి సీఎంతో పాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావులు పర్యటనలో పాల్గొంటున్నట్లు తెలిపారు. . ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాటు చేస్తున్నారు. పోలీసు బందోబస్తు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

**- పర్యటన షెడ్యూల్ వివరాలు ఇలా॥**

- డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క సహచర మంత్రులతో గురువారం ఉదయం 9॥30గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో కొత్తగూడెం ప్రగతిమైదాన్‌కు 10॥40కు చేరుకుంటారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేశ్ వి పాటిల్‌తో పాటు జిల్లా యంత్రాంగం వారికి స్వాగతం పలుకుతారు. అనంతరం రూ.4కోట్ల డిస్ట్రిక్ మినరల్ డెవలప్‌మెంట్ నిధులతో విద్యానగర్ కాలనీలో నిర్మించే డ్రైన్ నిర్మాణ పనులను, అమృత్ 2.0 నిధులు రూ.124కోట్లతో పోస్టాఫీస్ సెంటర్‌లో మున్సిపాలిటి పరిధిలో శాశ్వత మంచినీటి పథకం పనులను భట్టి విక్రమార్క ప్రారంభించి, హిరంగసభలో మాట్లాడతారు. గోదావరి వరదల ముంపు సమస్యలపై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై 12.15గంటలకు కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1.45గంటలకు హెలికాప్టర్‌లో మణుగూరుకు చేరుకొని ఇటీవల మృతిచెందిన పద్మశ్రీ ఆవార్డు గ్రహిత సకిన రాంచంద్రయ్య చిత్రపటానికి నివాళ్లు అర్పించి, ఆయన కుటుంబసభ్యులను పరామర్శిస్తారు. అనంతరం మాతృవియోగం పొందిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నివాసానికి చేరుకొని ఆయనను పరామర్శించి మణుగూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్తారని తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## చింతాస్వరాజ్‌రావు మరణం బాధాకరం



జూలూరుపాడు, జూన్ 26 - (ప్రభాతవార్త): సీపీఐ సీనియర్ నాయకుడు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చింతా స్వరాజ్యరావు మరణం బాధాకరమని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు అన్నారు. బుధవారం వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... పార్టీ నిర్మాణం కోసం నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన పోరాటాలు నిర్వహించారు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సానుభూతి, సంతాపం ప్రకటించారు. సీపీఐ ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కార్యదర్శులు పోటు ప్రసాద్, సాబీర్‌పాషాలు మాట్లాడుతూ... తన తుదిశ్వాస వరకు ఎర్రజెండాతోనే పయనం కొనసాగించారని, అనేక ఇబ్బందులు వచ్చినా నిరంతరం ప్రజా ఉద్యమాలలోనే ప్రజల పక్షాన ఉన్నారని, పార్టీ సిద్ధాంతాల పట్ల నిజాయితీ గల రాజకీయాలు నిర్వహించారని అన్నారు. సంతాపం తెలిపిన వారిలో ఎర్రబాబు, ఏపూరి బ్రహ్మం, ముత్యాల విశ్వనాథం, చంద్ర నరేంద్రకుమార్, నరాటి ప్రసాద్, రావులపల్లి రవికుమార్, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, చారుగుండ్ల నాగయ్య, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఎల్లంకి మధు, ఎస్‌కే నాగుల్‌మీరా, గుడిమెట్ల సీతయ్య, బెజవాడ సీతయ్య, కిలారి ముత్యాలు పాల్గొన్నారు.


## మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి




జూలూరుపాడు, జూన్ 26 - (ప్రభాతవార్త): మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం జూలూరుపాడులో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. సీఐ ఇంద్రసేనారెడ్డి పర్యవేక్షణలో పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా కొనసాగి గుండెపుడి క్రాస్‌రోడ్‌కి చేరుకుంది. అనంతరం సీఐ ఇంద్రసేనారెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల చెడు వ్యసనాల బారిన పడి యువత బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అన్నారు. గంజాయికి బానిసైతే మన శరీరంలోని అవయవాలు సరిగా పనిచేయక నిగ్రహశక్తిని కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. గంజాయి జరుగుతున్న పోరాటంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. గంజాయి రవాణాపై ఉక్కు పాదం మోపుతున్నామన్నారు. గంజాయి మాదక ద్రవ్యాలు రవాణా సమాచారం ఎవరికైనా తెలిసినట్లైతే వెంటనే 100 నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై తిరుపతిరావు, సిబ్బంది వెంకటేశ్వర్లు, కృష్ణ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్‌గా రాంమూర్తి

చండ్రుగొండ, జూన్ 26 - (ప్రభాతవార్త):



యూత్ కాంగ్రెస్ చండ్రుగొండ టౌన్ ప్రెసిడెంట్‌గా దడిగల రాంమూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు షేకన ఆబిద్ బుధవారం రాంమూర్తి నియామకపు లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాంమూర్తి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఇచ్చిన పదవిని సద్వినియోగం చేస్తూ పార్టీ అభివృదినదకి కృషి చేస్తానని అన్నారు.

## మత్తుకు దూరంగా ఉండాలి



చండ్రుగొండ, జూన్ 26 - (ప్రభాతవార్త): మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని చండ్రుగొండ ఎంపీడీవో బయ్యారపు అశోక్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. ప్రధాన సెంటర్‌లో మత్తు పదార్థాలు ముట్టుకోబోమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ కనకం తనుజ, జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం వాజీద్ పాల్గొన్నారు.

## బీజేపీ వైఫల్యాలను ఎండగట్టేందుకు లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ ఎన్నిక



పాల్వంచ టౌన్, జూన్ 26 - (ప్రభాతవార్త): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టే ప్రజావ్యతిరేక విధానాలను, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్‌గాంధీని ప్రతిపక్షాలు ఎన్నుకున్నాయని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇండియా కూటమి పక్షాన లోక్‌సభలో 18వ ప్రతిపక్ష నేతగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని ఎన్నుకోవడాన్ని హర్షిస్తూ కార్యకర్త మాలు నిర్వహించారు. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బుధవారం కొత్వాల కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. బాణసంచా పేల్చారు. గడిచిన పదేళ్ల తర్వాత కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా దక్కడం శుభపరిణామం అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి రాహుల్గాంధీ అన్ని రాష్ట్రాల్లో భారత్‌జోడో యాత్రలు నిర్వహించి వాటి పరిష్కారానికై కృషి చేశారన్నారు. రాబోయే రోజుల్లో భావిభారత ప్రధానిగా రాహుల్‌గాంధీ నిలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, రామకృష్ణ, బద్ది కిషోర్, భూక్యా గిరిప్రసాద్, కాల్వ భాస్కర్‌రావు, కనగాల నారాయణ, చింతా నాగరాజు, కాపర్తి వెంకటాచారీ, చొగాని పాపారావు, పులి సత్యనారాయణ, చాంద్‌పాషా, బలపల్లి రాంబాబు, మాలోత్ కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 29న గూడెంలో జాబ్‌మేళా



కొత్తగూడెం , జూన్26 - (ప్రభాతవార్త): మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జాబ్‌మేళా గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా యువజన, క్రీడలశాఖ ఆధ్వర్యంలో ఈనెల 29న కొత్తగూడెం క్లబ్‌లో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని ఆశాఖ జిల్లా అధికారి కె.సంజీవరావు తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ

**- ఉత్తర్వులు జారీ చేసిన డీఈవో వెంకటేశ్వరచారీ**



కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 26 - (ప్రభాతవార్త): జిల్లాలో వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారీ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం జిల్లాలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో చదివే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీని కల్పించాలని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జర్నలిస్టు యూనియన్ ప్రతినిధి బృందం జిల్లా విద్యాశాఖాధికారిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పాఠశాలల నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో జర్నలిస్టుల కుటుంబాలు ఎదుర్కొంటున్న ఫీజుల సమస్యను డీఈవోకు వివరించారు. వెంటనే స్పందించిన జిల్లా విద్యాశాఖాధికారి జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తూ వెనువెంటనే ఉత్తర్వులు జారీ చేశారు. టీయూడబ్ల్యూజే నేతలకు అందించారు. ఉత్తర్వులు జారీచేసిన డీఈవోకు యూనియన్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. తమ అభ్యర్థనను విని వెంటనే సర్క్యూలర్ జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు చంద్ర నరసింహారావు, జిల్లా నేతలు కొత్త వెంకటేశ్వర్లు, సువర్ణపాక శోభన్‌బాబు, జీవీ నరసింహారావు, ప్రభాకర్‌రెడ్డి, అబ్రహం, చీమకుర్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ప్రజల దాహార్తి తీర్చేందుకు అమృత్ 2.0 పథకం

- రూ.74.86 కోట్లు మంజూరు - చేసేది కేంద్రం... గొప్పలు మాత్రం రాష్ట్ర ప్రభుత్వానిది...- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి

కొత్తగూడెం, - ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రజల దాహార్తిని తీర్చేందుకు అమృత్ 2.0 పథకం కింద రూ.74.86 కోట్లు మంజూరు అయినట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. బుధవారం బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశంలోని ప్రతీ ఇంటికి మంచినీరు అందించాలనే ఉద్దేశంతో గతంలోనే అమృత్ 2.0 పథకం కింద ఐదు సంవత్సరాల కాలానికి అంటే 2021 -22 ఆర్థిక సంవత్సరం నుంచి 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు ఈ పథకాన్ని ప్రారంభించారు. అమృత్ 2.0 పథకం కోసం సుమారు రూ.2,99,000కోట్లు కేంద్ర ప్రభుత్వం అంచనావ్యయం వేసిందని అన్నారు. అమృత్ 2.0 పథకం కింద అన్ని రాష్ట్రాల్లో కలిపి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ.66,750 వేల కోట్లు మంజూరు చేసిందన.ఇ, ఈ ప్రాజెక్టు నిర్వహణ కార్యాలయాల ఖర్చు నిమిత్తం దాదాపు రూ.269 కోట్లు కూడా మంజూరు చేసిందని అన్నారు. ఈ అమృత్ 2.0 పథకం కింద మన కొత్తగూడానికి కూడా మంచినీటి అవసరాల కోసం సుమారు రూ.74.68 కోట్లు మంజూరు చేసినందుకు మొదటగా ఈ కొత్తగూడెం



నియోజకవరనగ ప్రజల తరపున కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారం ఉన్నా లేకున్నా కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలతో పాటు మన తెలంగాణ రాష్ట్రానికి కూడా అవసరమైన అన్ని రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని అనానరు. కానీ ఇక్కడ స్థానిక శాసనసభునయులు కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 60 శాతం నిధులతోటి అభివృదినద పనులు చేసుకుంటూ కేంద్ర ప్రభుత్వానికి ఏమీసంబంధం లేదనే విధంగా తప్పుడు ప్రచారం చేయడం చాలా బాధాకరమని అన్నారు. పట్టణంలోని మంచినీటి సమస్య శాశ్వతంగా తీరబోతుందని అంటే దానికి కారణం కేంద్ర ప్రభుత్వ నిధులే అని అన్నారు. కొత్తగూడెం పట్టనం, పాల్వంచ పట్టణం అభివృద్ధితో పాటు ఈ జిల్లాలో ఉన్న అన్ని పంచాయతీల్లో జరిగిన అభివృద్ధిలో 60 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులే ఉన్నాయని, కానీ గతంలో పాలించిన రాష్ట్ర ప్రభుత్వం, ప్రస్తుతం ఉన్న అధికార పార్టీ నిధులు కేంద్ర ప్రభుత్వానివి అయినా పథకాలు శిలాఫలకాల మీద వీరి ఫోటోలు పేర్లు వేసుకొని ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఈ నియోజకవర్గ ప్రజలతో పాటు ఈ జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నామన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాలను అభివృదినద చేయాలనే ఏకైక లక్ష్యంగా నరేంద్రమోదీ ప్రభుత్వం పనిచేస్తుందని, దానిలో భాగంగానే మన జిల్లాలో జరుగుతున్న అభివృదినద కార్యక్రమాల్లో కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు మంజూరు చేస్తుందని, భవిష్యత్తులో కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం కానీ స్థానిక ఎమ్మెల్యే కానీ ఈ నియోజకవర్గానికి సంబంధించిన అనేక అభివృదినద కార్యక్రమాలకు సంబంధించి నిధుల కోసం కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తే తప్పకుండా అభివృద్ధికి సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పోడియం బాలరాజు, నోముల రమేష్, మాలోత్ గాంధీ, కల్లూరి రామారావు, శ్రీరాంసాయి కిరణ్, గుగులోత్ శంకర్, బియ్యాని విజయ్, మిరానయల రాధాకృష్ణ, బాడిశ శివాజీ, ధనలక్ష్మీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# మత్తు పదార్ధాల వినియోగంతో జీవితం అంధకారం

## - జిల్లా న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి భానుమతి

కొత్తగూడెం లీగల్, ప్రభాతవార్త: మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం అవుతుందని యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. అంతర్జాతీయ మత్తు పదార్ధాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం ధన్వంతరి ఫార్మాసూటికల్ కళాశాల సుజాతనగర్లో జరిగిన న్యాయ చైతన్య కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యువతకు దు:ఖం కలిగిన సందర్భంలో మత్తు పదార్థాలకు అలవాటు పడి దానిని వ్యసనంగా మార్చుకుంటున్నారన్నారు. బంధాలు లేకపోవడంత కూడా డ్రగ్స్ అలవాటుకు కారణమని అన్నారు. ప్రతీ ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యమైన జీవితాన్ని గడపాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. కళాశాలలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై జరిగే అనర్ధాలపై కొత్తగూడెం బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ కలిగి చెడు అలవాట్లకు లోను కాకుండా ఉండాలని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అదిరోహించాలని కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ సి.రాజ్యలక్ష్మీ అన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ



కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పురుషోత్తం రాజు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నిరంజన్‌రావు, కళాశాల చైర్మన్ డాక్టర్ భాస్కర్, వైస్ చైర్మన్ డాక్టర్ రాజ్యలక్ష్మీ, సుజాతనగర్ ఎస్సై జుబేదా బేగం, ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు, డాక్టర్ నాగరాజు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ, నాగస్రవంతి, పారా లీగల్ వలంటీర్ రాజమణి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

---

# క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ ప్యానల్ ఘన విజయం

రుద్రంపూర్, జూన్ 26 - ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్ క్రెడిట్ సొసైటీకి బుధవారం జరిగిన ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ ప్యానల్ ఘన విజయం సాధించింది. ఏడు డైరెక్టర్ స్థానాలు ఉండగా మహిళా రిజర్వేషన్ స్థానంలో పద్మావతి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మిగిలిన ఆరు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఐఎన్‌టీయూసీ తరపున సంఘమిత్ర ఐమంత్స్, మెంగాని అశోక్, శ్రీకాంత్ శర్మ, బాబుదీన్, రామచంద్రరావులు గెలుపొందారు. ఈ సందర్భంగా ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మాట్లాడుతూ... ఐఎన్‌టీయూసీ ప్యానెల్లో క్రెడిట్ సొసైటీ డైరెక్టర్లుగా పోటీ చేసిన అభ్యర్థులకు



శుభాకాంక్షలు తెలిపారు., ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ముందు ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. గెలిచిన అభ్యర్థులు రజాక్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్బర్ట్, రాజేశ్వరరావు, ఎండీ సత్తార్‌పాషా,



వై.రవి, నాగ మోహన్, రమేష్‌బాబు, భానుచందర్, యాకుబుద్దీన్, పవన్‌కుమార్, కాసర్ల మోహన్, లిక్కి చంద్రశేఖర్, దుర్గాప్రసాద్, జీవెల్ శ్రీనివాస్, సమ్మయ్య, కలవల శ్రీనివాస్, కిరణ్‌కుమార్, సుందర్‌రాజ్, దేవేందర్, ఖాజాపాషా, పీఆర్‌సీ రెడ్డి, టీఆర్ఎస్ రాజు, రాజయ్య, సత్యనారాయణ, నరసింహారావు, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# రెండువేల మొక్కలు నాటడమే ధ్యేయం

కొత్తగూడెం టౌన్, జూన్ 26 - ప్రభాతవార్త: ఆర్‌వీఎం బ్లడ్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు కన్నా కోరి కుమార్తె తన పుట్టినరోజు సందర్భంగా వారి పాప పారూల్ మొక్కలు నాటడం జరిగింది. సెయింట్ మేరీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న తన కుమార్తె మొక్కలపై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామవరంలో పండ్ల మొక్కలను నాటడం జరిగిందన్నారు. మొక్కల రాజశేఖర్ ఆధ్వర్యంలో హరితదీక్ష తీసుకోవడం జరిగిందని, నేటితో 50 మొక్కలు నాటడం జరిగిందన్నారు. తతనకి మొక్కలపై ఉన్న ఆసక్తిని గమనించి తనవంతు తోడ్పాటును తన కుమారెనతకు అందించడం జరిగిందన్నారు. పారుల్ మాట్లాడుతూ... తాను రెండు వేల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నానని, భావితరాలకు చక్కటి పర్యావరణాన్ని అందించడం తన లక్ష్యమని, ప్రతీ ఒక్కరూ విద్యార్థి దశ నుంచి మొక్కలు నాటడం అలవర్చుకోవాలని అన్నారు.

---




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

# ట్రాఫిక్ నిబంధనలను సులభతరం చేయండి



పాల్వంచ, జూన్ 26 - ప్రభాతవార్త: పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలో పోలీస్‌శాఖా విధిస్తున్న ట్రాఫిక్ నిబంధనలను సులభతరం చేయాలని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్‌కు కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. పాల్వంచలో మార్కెట్ ఏరియా వ్యాపార సముదాయాలుండే ప్రాంతమని, నిత్యం రద్దీగా ఉంటుందని, వాహనాలు నిలపడానికి కూడా స్థలం దొరకదని, వాహనాలు నిలిపివేత పోలీస్ వారు వెంటనే ఫోటోలు తీసి ఫైనన విధిస్తున్నారన్నారు. పాల్వంచలో హైవేలో కూడా అకారణంగా ఫోటోలు తీసి ఫైన్లు వేస్తున్నారని, వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ నిబంధనలు సులభతరం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండం వెంకన్న, ఎల్‌డీఎం బద్ది కిషోర్, సాదం రామకృష్ణ, కాల్వ భాస్కర్‌రావు, చింతా నాగరాజు, కాపర్తి వెంకటాచారీ, పాబోలు నాగేశ్వరరావు, కందుకూరి రాము, పులి సత్యనారాయణ పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు అలవాటు పడొద్దు...



పాల్వంచ క్రైం, జూన్ 26 - ప్రభాతవార్త: అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా పాల్వంచ పట్టణ పోలీసులు, సిబ్బందితో డీఎస్పీ ఆధ్వర్యంలో పాల్వంచ పోలీస్ స్టేషన్ నుంచి దమ్మపేట సెంటర్ వరకు డ్రగ్స్ నివారణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... డ్రగ్స్ ఉచ్చులో యువత పడొద్దని, యువత డ్రగ్స్‌కు అలవాటు పడితే వారి జీవితాలు విచ్ఛిన్నం అవడమే కాకుండా మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల పలు అనర్థాలకు తావిస్తాయని, వీటిని దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఎక్సైజ్, పోలీస్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ మండల అధ్యక్షుడిగా మాలోత్ గాంధీ

లక్ష్మీదేవిపల్లి, జూన్ 26 - ప్రభాతవార్త: బీజేపీ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల నూతన అధ్యక్షుడిగా మాలోత్ గాంధీ నియమి తులయ్యారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్



చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. గాంధీ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో పాఈరటన అప్పగించిన బాధ్యతలను వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సమన్వయంతో పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేపడతామనారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని 31 పంచాయతీల్లో అభ్యర్థులను బరిలో దించుతామని పార్టీ వార్డు స్థాయి నుంచి బలోపేతం చేస్తానని ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన పానిశెట్టి వెంకటేశ్వర్లు, నోముల రమేష్, గొడుగు శ్రీధర్ యాదవ్, ప్రతీ ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

# మా భూములు మాకే కావాలి...

-ఆక్రమణదారుల చెర నుండి విముక్తి లభించాలి...-ప్రాణ త్యాగానికైనా సిద్ధమంటున్న బాధితులు

## ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన బాధితులు

కారేపలి, జూన్ 26, ప్రభాతవార్త :

మా భూములకు సంబంధించి హక్కులు న్న మమ్మల్ని ఆ భూముల నుండి ఆక్రమణదారులు అడ్డుకొని ఆక్రమించుకున్నారని మా భూములు మాకే ఇవ్వాలని కోరుతూ మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి బుధవారం సింగరేణి తహశీల్దార్ ఎస్ సంపత్ కుమార్‌కు వినతిపత్రాన్ని బాధిత రైతులు అందజేశారు. ఈ విషయమై సవివరంగా సమాచారం తెలుసుకొని ఉన్నతాధికారులకు తెలియజేసి వారం రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపుతానని బాధిత రైతులకు భరోసా ఇవ్వడంతో శాంతించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... మండల పరిధిలోని కమలాపురం గ్రామ పంచాయితీలో గల 147సర్వే నెంబర్ యందు సుమారు 4ఎకరాల 30గుంటల చొప్పున



18మంది రైతులకు 1995లో ప్రభుత్వ అసైన్డ్ భూమి అందజేసిందని బాధజతులు తెలుపుతున్నారు. భూమిలేని పేదవారికి ప్రభుత్వం సుమారు 30సంవత్సరాల క్రితం భూమిని పట్టాదారు పాస్ పుస్తకంతో సహా అందజేస్తే కొంతమంది తమను భూముల్లో నుంచి వెళ్ళగొట్టి ఆక్రమించుకున్నారని వాపోతున్నారు. బాధితులు సపావట్ రమేష్, నునావత్ వీరు, గుగులోతు మంగ్యా, భూక్యాలాలు, బాధావత్ బద్ర ుం, బానోత్ బిచ్యా, భూక్యా బుచ్చా, మాలోత్ ముంగయ్య, బానోత్ మున్ని, వస్త్రం,



బానోత్ నందరాం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... బాధితులు కొంత మంది బుధవారం ఆ భూములలో నిర్మించిన ఇంటిని అడ్డుకునేందుకు వెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆ తర్వాత ఆ ప్రాంతంలో ఉన్న కొంత మంది గిరిజనేతరులు తమ అధికార, ధనబలంతో గిరిజనులను భూముల నుంచి వెళ్ళగొట్టి ఆక్రమించుకున్నారన్నారు. అప్పటి నుంచి భూములు కావాలని పోరాటం చేస్తున్నామన్నారు. 2013వ సంవత్సరం నుంచి తాము చేస్తున్న పోరాటానికి సంబందించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. కొందరు అక్రమంగా భూములను స్వాధీనం చేసుకోవడమే కాకుండా వాటిని కొంత మంది గిరిజనేతరులు స్దానికంగా ఉన్న గిరిజనులకు అమ్మడం జరిగిందన్నారు. సుమారు 11సంవత్సరాలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా తమ సమస్యకు పరిష్కారం లభించడం లేదన్నారు. తహశీల్దార్‌లు మారుతున్న సమస్య మాత్రం అలాగే ఉందని, ప్రస్తుతం 14మందికి పేదవారు జీవనాధారం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ భూమి కోసం పోరాటాలు చేసి కొంత మంది కాలానుగుణంగా మృతి చెందిన సందర్భాలు ఉన్నాయన్నారు. అయినా సమస్య మాత్రం అలాగే ఉందని ఇక ఉన్నతాధికారులు ఈ సమస్యను పరిష్కరించకపోతే తమ పోరాటాన్ని మరీంత ఉదృతం చేస్తామంటున్నారు. కాగా భూములలో నిర్మాణం చేపడుతున్న ఇంటిని అడ్డుకోబోగా సంబంధిత యజమాని ఇది మా భూమి అంటూ చెప్పడంతో కొత వాగ్వాదం చోటు చేసుకుంద.ఇ బాధిత కుటుంబాలు మాత్రం వాగ్వాదం చోటు



చేసుకుంది. బాధిత కుటుంబాలు మాత్రం తమకు న్యాయం జరిగేంత వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని ప్రాణ త్యాగానికైనా సిద్దమని భూములు మాత్రం వదులుకోమని తెలుపుతూ ఎమ్మార్వో కార్యాలయం వద్ద అమరణ దీక్షకు వెనకాడబోమని హెచ్చరిస్తున్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



అన్నపురెడ్డిపల్లి, జూన్ 26, ప్రభాతవార్త

మండల పరిధిలోని కోయకట్టుగూడెం గ్రామంలో విద్యుత్ షాక్‌తో యువకుడు ఏరదేశి భద్రయ్య (22)మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామంలో పంచాయతీ మోటర్ రిపేర్ రావటంతో మద్దుకూరు గ్రామానిక చెందిన ప్రవేటు ఎలక్ట్రీషియన్ పోట్రు రమేష్‌కుమరమ్మత్తులు చేయమని పంచాయతీ వారు చెప్పారని, అతనికి సహాయంగా భద్రయ్యను తీసుకువెళ్ళి వైర్లుస్థంభం పైకి విసిరే క్రమంలో భద్రయ్య ఎలక్ట్రిక్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలియజేశారు.విద్యుత్ పనులు నిర్వహించే క్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రవేటు ఎలక్ట్రీషియన్ దీనికి కారణమంటూకుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలంటూ ఎర్రగుంట ప్రాథమిక అరోగ్య కేంద్రం వద్ద ఆందోళనకుదిగారు. విషయం తెలిసిన పోలీసులు స ంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులకు నచ్చచెప్పి వారికిన్యాయం జరిగేలా చూస్తామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైరా లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

వైరా, జూన్26,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ సేవలు అబినదనీయం అని జిల్లా 320ఈ గవర్నర్ శివప్రసాద్ అన్నారు. లయన్స్‌క్లబ్ వైరా 2023-24సంవత్సరానికి గాను 475 సేవా కార్యక్రమాలు చేయడం అనేక కుట్టుమిషన్లు, లాప్టాప్‌లు నిరుపేదలకు నిత్యవసర సరుకులు, హెల్త్‌క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని జిల్లా గవర్నర్ సిహెచ్.శివప్రసాద్ అన్నారు. క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన జరిగిన అధికారిక పర్యటన,చార్టర్ నైట్ కార్యక్రమంలో భాగంగా విచ్చేసి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో లయన్స్‌క్లబ్ వైరాకు ఒక సుస్థిర స్థానం ఉందని, అందుకు పలువురు నేతలు లయన్స్‌క్లబ్ వైరా ఏర్పడిన నాటి నుండి ఎంతో కృషి చేశారని, భవిష్యత్తులో కూడా ఇదే మాదిరిగా కృషి చేసి మరింత రాణించే విధంగా పనిచేయాలని క్లబ్ సభ్యులను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, వారి సభ్యుల యొక్క సహకారంతో చేసిన సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ క్లబ్‌కు గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఉండటం చాలా అదృష్టమని ఆయన అన్నారు. అనంతరం డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా క్లబ్‌లు అధ్యక్షులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారని, జిల్లాలో అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి పాల్గొన్న కార్యక్రమంలో బిటెక్ నాల్గో సంవత్సరం చదువుతున్న విద్యార్థికి పెనుగొండ ఉపేంద్రరావు సహకారంతో లాప్టాప్‌ను రాయితీపై అందజేయగా, డాక్టర్ కాపా మురళీకృష్ణ సహకారంతో నిరుపేద మహిళలకు జీవనోపాధి కుట్టుమిషన్ అందజేశారు. లయన్స్ సభ్యులు ధాతలు వై.రాజారావు, సూతకాని జైపాల్, వుంద్రు శ్యామ్‌బాబు, వనమా మల్లికార్జున్‌రావు సహకారంతో ఆర్ధికంగా ఇబ్బంది పడుతున్న ఖమ్మంకు చెందిన విద్యార్ధినికి చదువు నిమిత్తం రూ.5వేలు మూగ, చెవిటి సమస్యతో బాధపడుతున్న డిగ్రీ పూరినత చేసి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న మరో విద్యార్ధినికి రూ.5వేలు, ముగ్గురు నిరుపేద మహిళలకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చార్టర్ సభ్యులు మిట్టపల్లి వెంకటరమణ, డాక్టర్ పెంట్యాల భాస్కర్‌రావు, సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## యువత చెడు వ్యవసనాలకు బానిసలు కావద్దు....






కారేపల్లి, జూన్ 26, ప్రభాతవార్త :

యువత మాదకద్రవ్యాల పట్ల జాగ్రత్తలు వహిస్తూ ఉన్నత చదువులపై దృష్టి సారించాలని ఆదర్శ కళాశాల ప్రిన్సిపల్ అక్తర్ మహమ్మద్ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అక్తర్ మాట్లాడుతూ.... యువత మాదకద్రవ్యాల వినియోగం వల్ల భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు యువతపై చెడు వ్యసనాల వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలియజేయాలని అన్నారు. మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని "ఈచ్ వన్ టీచ్ వన్"అనే నినాదంతో మాదకద్రవ్యాలను నిర్మూలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ రాంప్రసాద్, ఇన్‌చార్జీ ప్రిన్సిపల్ నాగలక్ష్మి, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల మనోభావాలకు అనుగుణంగా బోధించాలి



కారేపల్లి, జూన్ 26, ప్రభాతవార్త :

చిన్న పిల్లలకు ప్రాథమికంగా అక్షరాలతో పాటు ఆలోచనలు భావాల కనుగుణంగా అంగన్వాడీ టీచర్లు బోధించాలని కారేపల్లి, కామేపల్లి మండలాల ప్రాజెక్టు సీడీపీవో దయామణి అన్నారు. సింగరేణి మండల పరిధిలోని అప్పయిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో గల రైతు వేధికలో బుధవారం అంగన్వాడీ 2వ బ్యాచ్ టీచర్లకు 3రోజుల పాటు నిర్వహించే శిక్షణా తరగతులు ముగిసాయి. ఈ సందర్బంగా సీడీపీవో మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాలలో నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా సవరించిన ప్రీస్కూల్ పాఠ్యాంశాలపై అంగన్వాడీ టీచర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లల మెదడు అభివృద్ధి ప్రక్రియపై అవగాహన, పూర్వ బాల్య దశ ప్రాముఖ్యత, పిల్లల సమగ్ర అభివృద్ధిలో పూర్వ ప్రాథమిక విద్య యొక్క అవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు కె రమాదేవి, కే సుభద్ర, పుష్ప, రోహిణి, రాధతోపాటు పలువురు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజి నాగేశ్వరరావు, నూకల ప్రసాదరావు, నూకల వాసు, వై.బుచ్చిరామారావు, కొల్ల రాంబాబు, మిట్టపల్లి సత్యంబాబు, కొమిరిశెట్టి శ్రీధర్, నాళ్ళ నాగేశ్వరరావు, గద్దె నీరజ, చింతోజు సీత, కన్యదారి హనుమాయమ్మ, రాయపూడి వెంకటేష్, నారాయణ, మిట్టపల్లి నాగేశ్వరరావు, పులి కృష్ణార్జున్‌రావు, రామకృష్ణ, మోహన్‌రెడ్డి, రిషివర్ష తదితరులుపాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం





తల్లాడ, జూన్ 26, (ప్రభాతవార్త

డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం... డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దామంటూ.. మత్తు మందుకు నీవు బానిసైతే చావు నీకు దగ్గరవుతుందంటూ విద్యార్థులు, అధికారులు, ఉపాధ్యాయులు ప్ల కార్డులు చేతబట్టి రెండు కిలోమీటర్లు ర్యాలీ నిర్వహించి, నినాదాలు చేశారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఖమ్మం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు తల్లాడ ఎస్సై బి. కొండలరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ర్యాలీకి శ్రీకారం చుట్టగా ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, క్రీస్తు జ్యోతి కళాశాల ప్రిన్సిపాల్ థామస్, హైస్కూల్ హెచ్ఎం పారుపల్లి ప్రసూనలు ర్యాలీలో అగ్రభాగాన ఉండగా, నాయకులు కదం తొక్కుతూ ముందుకు సాగారు. ఐదారు నెలల కాలంలో అధికారులు, విద్యార్థులు కలిసి ర్యాలీ చేయడంతో పాటు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా రెండు కిలోమీటర్లు ర్యాలీ నిర్వహించారు. ఓ వైపు ఎండ, మరో వైపు ఉబ్బకు తట్టుకుని విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై, ఎంపిడిఓ, ఎంపిఓ, హెచ్ఎం, ఉపాధ్యాయుడు ఉంగరాల వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు. క్రీస్తు జ్యోతి కళాశాల వద్ద ర్యాలీను ఎస్సై కొండలరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎర్రి నరసింహారావు, కటికి కిరణ్, షేక్ జమాల్, సామినేని రామప్పారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జేవీఆర్, కిష్టారం ఓసీలను సందర్శించిన డైరెక్టర్



సత్తుపల్లి, జూన్ 26, ప్రభాతవార్త:

వర్షాకాలంలో ఓసీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో సమీక్ష మండలంలోని జేవీఆర్ మరియు కిష్టారం ఓపెన్ కాస్ట్ గనులను సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ప్లానింగ్) డైరెక్టర్ జి.వెంకటేశ్వర్‌రెడ్డి , కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజుతో కలిసి బుధవారం సందర్శించడం జరిగింది. ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో బొగ్గు తీసే సమయాల్లో తీసుకోవాల్సిన రక్షణ చర్యల గురించి డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి అధికారులతో సమీక్షించారు. అదే విధంగా బ్లాస్టింగ్ సమయాల్లో తీసుకోవాల్సిన రక్షణ చర్యల గురించి, పక్కనే ఉన్న కిష్టారం, రేజర్ల మరియు ఇతర గ్రామాలకు బ్లాస్టింగ్ సమయంలో దుమ్ము మరియు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులకు డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిష్టారం ప్రాజెక్ట్ అధికారి ఎంవి. నర్సింహారావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ రమణరావు, మేనేజర్ ఎం. నర్సింహారావు, జేవీఆర్ ఓసీ ప్రాజెక్ట్ ఇంజనీర్ లక్ష్మణమూర్తి, మేనేజర్ బుడగం రామకృష్ణ, సివిల్ ఇంజనీర్ రవి కుమార్, సర్వే అధికారి డి. శ్రీనివాస్, వెల్ఫేర్ అధికారి సందీప్ , వెంకట తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతంలో వాటర్ ప్లాంట్ ప్రారంభించడం అభినందనీయం

తల్లాడ, జూన్ 26, ప్రభాతవార్త

మండల పరిధిలోని కలకొడిమ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను బిజెపి జిల్లా నాయకులు తాండ్ర వినోద్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంగీతం శ్రీనివాసరావును గ్రామీణ ప్రాంతంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయటాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వినోదరావును వాటర్ ప్లాంట్ నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చల్లా నాగులు, మండల అధ్యక్షులు ఆపద వెంకట రామారావు, దూపాటి భద్రరాజు, గాదె కృష్ణారావు, రాయల రమేష్, ఎల్లంకి సుధాకర్, తాటికొండ నాగాచారి, సొసైటి చైర్మన్ దిరిశాల నరసింహారావు, ఆదూరి దాసురావు, వడ్డే రామారావు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత



తల్లాడ, జూన్ 26, ప్రభాతవార్త

మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత అని వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ అన్నారు. తల్లాడ పిహెచ్‌సి నందు వైద్యాధికారి మాదకద్రవ్యాల నిర్మూలన కోసం రోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం, నూరేళ్ల జీవితాన్ని మత్తులో ముంచుకోవద్దని, కుటుంబాన్ని రోడ్డున పడేసుకోవద్దని, మత్తు మందుకు బానిసైతే, చావు నీ దగ్గరవుతుంది.. మొదలకు అంశాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ భాస్కర్, హెల్త్ సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి




వేంసూరు, జూన్ 26, ప్రభాతవార్త:

మధ్యాహ్న భోజన కార్మికులకు 10 నెలలుగా నిలిచిపోయిన వేతనాలు చెల్లించాలని సీపీఐ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఆందోళనకు ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు మద్దతుగా ఎంఈఓ కార్యాలయానికి సీపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ తాళం వేసి ఆందోళన చేపట్టారు. అనంతరం ఈ సందర్భంగా ఎంఈవోకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, జీతం రూ. 10 వేలకు ఎంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత 10 నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులను మోసం చేసిందని అప్పటి బకాయిలు రావాల్సినవి నిలిచిపోయాయని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని ఇప్పటికైనా మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. అలాగే కోడిగుడ్లు బిల్లులు వెంటనే చెల్లించాలని, మధ్యాహ్న భోజన కార్మికులు ఇప్పటికే పుస్తెల తాడు తాకట్టుపెట్టి షాపుల వద్ద అప్పులు తెచ్చి వంటలు చేస్తున్నారని, కోడిగుడ్డు ధర 7 రూపాయల 20 పైసలు ఉండగా, కేవలం ఐదు రూపాయలు మాత్రమే ఇస్తున్నారని, ఆ బిల్లులు కూడా రాక 11 నెలలు అవుతుందని అన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని కోడిగుడ్లు, వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా బిల్లులు ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ. 10,000 ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మికులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపిఐ నాయకులు షేక్ లాల్ మహ్మద్, ఎస్‌కె. రంజాన్‌బి, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకులు బింగి నాగ వెంకటేశ్వరరావు, పిల్లి బుచ్చాలు, లోక వెంకటేశ్వరరావు, సామ్రాజ్యం, హమీద్, సాదు సూరమ్మ, సీతామహాలక్ష్మీ, శుభంబి, ఆదాంబి, రవీంద్ర, పార్వతి, అబ్బులమ్మ, సుక్కుబాయి, శేషమ్మ, ఇందిర తదితరులు పాల్గొన్నారు.






సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## సండ్ర పరామర్శలు



పెనుబల్లి, జూన్ 26, ప్రభాతవార్త

మండల పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన మాచినేని కృష్ణయ్య ఇటీవల అనారోగ్యానికి గురికాగా ఆయన్ను బుధవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన కుంభగిరి ప్రభుదాస్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుతాస్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, నరుకుళ్ళ సత్యనారాయణ, సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్, చెక్కిలాల లక్ష్మణరావు, సెక్రటరి భూక్య ప్రసాద్, చిలుకూరి వెంకట్రావు, ముత్తం పురుషోత్తం, గాయం వెంకటేశ్వర్‌రావు, తెల్లగొర్ల జనార్ధన్, గొల్లమందల సూరి, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మానవాళికి పెను ప్రమాదం




కల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త

"డ్రగ్స్ మానవాళికి పెను ప్రమాదం అని కల్లూరు ఎస్సై షాకీర్ అన్నారు. డ్రగ్స్‌పై కల్లూరులోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి, విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వలన అనేక అవాంతరాలు, ఇబ్బందులు కలుగుతాయని, గంజాయి అధికంగా మత్తునిస్తుందని అలాంటి వాటిని సమాజంలో చోటు లేకుండా చేయడమే ప్రధాన లక్ష్యం అన్నారు. వీటన్నింటికి ప్రజలు, యువత సహకరించాలని కోరారు. గంజాయి, నాటుసారి తదితర మత్తునిచ్చే పదార్థాలు సరఫరా చేస్తే స్థావరాల సమాచారాన్ని అందించాలని యువతకు పిలుపునిచ్చారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజంలో ఆదర్శంగా ఉండాలని కోరారు.

## పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

కల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త



కల్లూరు పట్టణానికి చెందిన కోఆపరేటివ్ బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయ్ గంగుల పుల్లయ్య ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న తెలంగాణ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ కనకం జనార్ధన్‌రావు బుధవారం గంగుల పుల్లయ్య స్వగృహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా గంగుల పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం నాగేంద్ర, జిల్లా కార్యదర్శి ఎం. రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు సీహెచ్. ఓం. ప్రకాష్, డిసిసిబి కల్లూరు బ్రాంచి మేనేజర్ నాగల రాణి, అసిస్టెంట్ మేనేజర్ సత్తి పుష్ప, రిటైర్డ్ మేనేజర్ ఊటుకూరు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సేవాతత్పరుడు, అందరివాడు కొత్తా జనార్దన్‌రావు

### -జనార్దన్‌రావు ఆశయాల సాధన కోసం కృషి చేయాలి-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల, సంభాని, పువ్వాళ్ళ

*నేలకొండపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:*
స్నేహశీలి, నిగర్వి, సేవాతత్పరుడు అందరివాడు, నమ్మిన సిద్దాంతం, విలువలకు కట్టుబడిన కాంగ్రేస్‌వాది కొత్తా జనార్దన్‌రావు అని రాష్ట్ర గిడ్డంగుల సంస్ధ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు వెల్లడించారు. స్వర్గీయ కొత్తా



జనార్దన్‌రావు ఆశయాల సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని వారు చెప్పారు. ఇటీవల మృతి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది, వ్యాపారవేత్త, నేలకొండపల్లి మండల కాంగ్రేస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రేస్ నాయకుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు స్వర్గీయ కొత్తా జనార్దన్‌రావు దశ,దిన కార్యక్రమంలో భాగంగా బుధవారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు,



మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సంతాపసభ జరిగింది. తొలుత స్వర్గీయ కొత్తా జనార్దన్‌రావు చిత్రపటం వద్ద వారు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంతాపసభలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు గెల్లా జగన్‌మోహన్‌రావు, దమ్మపేట మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దారా మల్లిఖార్జునరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, కోశాధికారి వరప్రసాదు, కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొత్తా వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు వనమా వేణుగోపాలరావు (సూరి), వర్కింగ్ ప్రెసిడెంట్, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు కొత్తూరి ప్రభాకరరావు, మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు కొత్తా రమేష్, తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉన్నం వెంకయ్య, స్దానిక ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాస్, కార్యదర్శి తెల్లగొర్ల చిన్న లింగ స్వామి, మండల కాంగ్రేస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, లక్కం ఏడుకొండలు, జెర్రిపోతుల సత్యనారాయణ, గుండా బ్రహ్మం పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంతాపసభలో మండల ఆర్యవైశ్య సంఘం



నాయకులు పందిరి హరిబాబు, మేళ్ళచెరువు సర్వేశ్వరరావు, కందిమళ్ళ హరిబాబు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, దేవరశెట్టి లక్ష్మణరావు, మాటూరి సుబ్రమణ్యం, గెల్లా శ్రీనివాసరావు, కొత్తా సత్యనారాయణ, జివిరమణగుప్తా, స్వర్గీయ కొత్తా జనార్దన్‌రావు కుమారుడు కొత్తా వేణుబాబు, మనుమడు కొత్తా దినేష్, కుటుంబ సభ్యులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## నీట్ అవకతవకలపై మోదీ మౌనం వీడనాడాలి

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 26 - ప్రభాతవార్త:*
నీట్, యూజీ ఎంట్రెన్స్‌లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ప్రరధాని మోడీ స్పదించలేకపోవడాన్ని నిరసిస్తూ ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అజ్మీరా సురేష్ నాయక్ మాట్లాడుతూ... బీహార్‌లో 30 లక్షలకు నీట్ ప్రశ్నాపత్రాలు విక్రయించారని, అరెస్టులు జరుగుతాయని వార్తలు వస్తున్నా మోదీ స్పందించకపోవడం దారుణమన్నారు. నీట్ పరీక్షలో 67 మందికి ఫస్ట్ ర్యాంకులు రావడం పలు అనుమానాలకు తావిసోనతందన్నారు. ఎనిమిది మంది స్టూడెంట్స్ 720 మార్కులు సాధించడం, నీట్ ఫలితాలను నిర్ణిత తేదీ కన్నా ముందుకు జరిపి సరిగానగ ఎన్నికల ఫలితలాల ప్రకటన రోజే నీట్ రిజల్టు వెలువడటం ఎన్నో అనుమానాలు కలిగిస్తోందని అన్నారు. నీట్ పేపర్ లీకేజ్‌పై బాధనయత వహిసూనత నీట్ చైర్మన్ ప్రదీప్‌కుమార్ జోషి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం విడనాడాలి

*రుద్రంపూర్, జూన్ 26 - ప్రభాతవార్త:*
సింగరేణిలోకాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, కాంట్రాక్టు కార్మికఉల వేతనాలు పెంచాలని పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం, తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని ఏఐటీయూసీ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య అన్నారు. ప్రభుత్వం మారితే తమ బతుకులు మారుతాయని ఎంతో ఆశించిన కాంట్రాక్టు కార్మికఉల ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగార్చిందని విమర్శించారు. బుధవారం నాడు కొత్తగూడెం కార్పొరేట్‌లో జరిగిన సింగరేణి కాంట్రాక్టు కార్మికఉల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో నరసింహా, పద్మ, వినోద, విజయలక్ష్మీ, లక్ష్మీ, శ్రీను, శాంత, శేఖర్ పాల్గొన్నారు.

## తన కష్టంతో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న గణేష్

*కొత్తగూడెం అర్బన్, జూన్ 26 - ప్రభాతవార్త:*
చదువుకొని... ఉద్యోగం రాక ఖాళీగా ఉంటూ... తన చదువుకు తగ్గ ఉద్యోగం రాలేదని బాధపడుతూ చెడు వ్యసనాలకు బానిసలవుతున్న ప్రస్తుతం యువతరానికి కష్టపడి తన కుటుంబాన్ని పోషించుకుంటున్న గణేష్ ఆదర్శంగా నిలుస్తున్నాడు. కొత్తగూడెం సూపర్‌బజార్‌లో రాయల్ టీ స్టాల్‌లో గత పది సంవత్సరాలుగా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు గణేష్. ఈ రోజుల్లో బాధ్యత లేని యువత చెడు అలవాట్లు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. తల్లిదండ్రులు తమకు ఏదో ఒకటి ఇవ్వాలని ఆశపడుతున్నారే తప్ప తల్లిదండ్రులకు తాము ఏదోఒకటి చేయాలని ఆలోచించడం లేదు. అయితే గణేష్ తనకు వచ్చే డబ్బులతో తన తల్లిదండ్రులకు ఏ కష్టం రాకుండా చూసుకుంటున్నాడు. పదేళ్లుగా తనకు వచ్చిన వృత్తిధర్మాన్ని నిర్వర్తిస్తూ ఓనరు,కష్టమర్ల దగ్గర మన్ననలు పొందుతున్నాడు గణేష్.

## మాదక ద్రవ్యాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*కామేపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:*
మాదక ద్రవ్యాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కామేపల్లి ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ బుధవారం కోరారు.ఈ మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరిచారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమరవాణాకు వ్యతిరేఖంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## యాంటీ డ్రగ్స్ డే - విద్యార్ధులతో ప్రతిజ్ఞ



*కామేపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:*
కొమ్మినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్ధ ఆధ్వర్యంలో బుధవారం యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా విద్యార్ధులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్ధులకు డ్రగ్స్, మత్తు పదార్ధాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు విద్యార్ధులతో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, మాదక ద్రవ్యాలు నిర్మూలన కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతామని ,మత్తు పదార్ధాలను నిర్మూలి స్తామనిమంచి ఆరోగ్య అలవాట్లు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పిఎల్‌వి ఆదూరి సత్యవతి,విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## 28న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

*కామేపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:*
కామేపల్లి మండల పరిధిలోని నిరుద్యోగులు ఈనెల 28న కూసుమంచిలోని బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటల నుంచి నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో జి.రవీందర్ బుధవారం కోరారు.మేళాలో 60కు పైగా కంపెనీల ప్రతినిధులు హాజరై సుమారు 5000 మందికి పైగా అభ్యర్ధులను ఎంపిక చేసి ఉద్యోగాలు కల్పించనున్నారు.7వ,తరగతి నుండి 10వ,తరగతి, ఇంటర్మీడియట్, బీ ఫార్మసీ,ఎం ఫార్మసీ, బిటెక్,ఎంబిఏ,ఎంసిఏ,పిజి విద్యార్హత వరకు తగిన కొలువులు చూపనున్నారు.18 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు కల్గిన వారు అర్హులని జిల్లా యువజన,క్రీడల శాఖ సంస్ధ పేర్కొంది.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## బోదులబండలో వైద్య సిబ్బంది అవగాహనా ర్యాలీ



*నేలకొండపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:*
అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకుని బుధవారం బోదులబండ గ్రామం నందు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎస్.గీత ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశవర్కర్‌లు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. విద్యార్దులు, యువకులు మత్తు పదార్ధాలకు అలవాటు కావద్దని, వాటికి దూరంగా ఉండాలని నినాధాలు చేస్తూ వారు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోదులబండ ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశవర్కర్‌లు పాల్గొన్నారు.

## మాల కార్పోరేషన్ ఏర్పాటు చేసి, రూ.100 కోట్లు నిధులు ఇవ్వాలి

### -మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంతేటి వీరభద్రం డిమాండ్



*నేలకొండపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:*
మాల కులస్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మాల కార్పోరేషన్ ఏర్పాటు చేసి, రూ.100 కోట్లు నిధులు కేటాయించాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఖమ్మం జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి మానిటరింగ్ కమిటి సభ్యుడు గుంతేటి వీరభద్రం డిమాండ్ చేసారు. త్వరలో ఖమ్మం జిల్లాలో మాల మహానాడు మండల కమిటిలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. బుధవారం నేలకొండపల్లి నందు మాలమహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం మండల కార్యదర్శి దాసరి స్వామినాధం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ మాల కులస్తులు ఏరాజకీయ పార్టీలో ఉన్నా మాలలకు అన్యాయం జరిగితే మాల కులస్తులు అందరు ఐక్యంగా పోరాడాలని ఆయన చెప్పారు. ఎస్సీ వర్గీకరణకు పిఎం మోడీ మద్దతు నిస్తున్నందున దాన్ని వ్యతిరేకిస్తూ మాలలు ఉద్యమించాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, దళితులు, దళిత మహిళల పైన జరుగుతున్న దాడులు, అత్యాచారాలను అరికట్టడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు కొట్టె సుధాకర్, కార్యదర్శి గుమ్మడి కనకరాజు, వర్కింగ్ ప్రసిడెంట్ కామా ప్రభాకర్, జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్, నేలకొండపల్లి మండల మాలమహానాడు అధ్యక్షుడు బట్టపోతుల ప్రకాశం, మాజీ అధ్యక్షుడు బైరం సుందరరావు, నాయకులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలి

**- మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేయడంలో పోలీసుశాఖ కృషి ప్రశంసనీయం : కలెక్టర్**

**- గంజాయి రవాణాను అరికట్టడంలో రాష్ట్రంలో మన జిల్లాదే కీలకపాత్ర : ఎస్పీ రోహిత్‌రాజు**



**కొత్తగూడెం క్రైం, జూన్ 26 - ప్రభాతవార్త:**

మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులు, ప.ట్టణ ప్రజలతో కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ వరకు అవగాహనర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిలన, ఎస్పీ రోహిత్‌రాజులు పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా అధికారులు, అన్నివర్గాల ప్రజలు, విద్యార్థులు భారీ ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం రైల్వే స్టేషన్ అవరణలో ఏర్పాటు చేసిన వేదిక ద్వారా ర్యాలీలో పాల్గొన్న అందరూ మత్తు పదార్థాల రహిత సమాజం కోసం పాటుపడాలని ప్రతిజ్ఞ చేశారు.

**- ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో కఠినమైన చర్యలు : జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

మత్తు పదార్థాల నివారణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సరిహద్దుగా ఉన్న మన జిల్లా మీదుగా జరుగుతున్న నిషేదిత గంజాయి రవాణాను జిల్లా పోలీసులు సమర్ధవంతంగా ఎదుర్కోవడం జరుగుతుందని అన్నారు. కేవలంర ఈ ఆరునెలల్లోనే 5 వేల కేజీల నిషేదిత గంజాయిని అక్రమ రవాణా కాకుండా నిరోధించి అక్రమార్కులపై కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో సుమారు 30 వేల కేజీలకు పైగా గంజాయిని తగలబెట్టడం జరిగిందని అన్నారు. గంజాయి రవాణాను నిరోధించడంలో జిల్లా పోలీసుల కృషితో తెలంగాణ రాష్ట్రంలో జిల్లానే అగ్రగామిగా నిలిచిందన్నారు. ఎవరైనా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేసినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలిపారు. ఎంతో మంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారరు. మందుబెండను కూడా లెక్కచేయకుండా ఈ ర్యాలీలో పాల్గొని గంజాయి రహిత సమాజం కోసం కదిలి వచ్చిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

**- మత్తు పదార్థాలను నివారించడంలో పోలీస్‌శాఖ పాత్ర ఎంతో కీలకం : కలెక్టర్ జితేష్ వి పాటిల్**

అంతర్జాతీయ మాదకద్రవానయల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరకేక దినోత్సవం సందర్భంగా ర్యాలీలో ఉత్సాహంతో పాల్గొన్న యువతను చూసి ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. శక్తివంతమైన జిల్లాగా పేరుగాంచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మత్తు పదార్థాలను నివారించడంలో పోలీస్‌శాఖ పాత్ర ఎంతో కీలకమని అన్నారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనిసూనత



ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండాల్సిన వారు కొంత మంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటన్నారని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. యువతీ యువకులు మంచి అలవాట్లతో తల్లిదండ్రులు, గురువుల చెప్పిన మాటలు విని చదువుతూ ముందుకు వెళితే చక్కని భవిష్యత్తు ఉంటుందని అన్నారు. మాదక ద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని, డ్రగ్ రమిత తెలంగాణ సమాజం కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు పట్టణాలు, మండలాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

# చదువుతో పాటు వ్యాయామం ఎంతో అవసరం

**పిఈటి టీచర్ల అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**




**ఖమ్మం, జూన్ 26, ప్రభాతవార్త:**

పిల్లలు మంచి పౌరులుగా ఎదగడానికి చదువుతోపాటు వ్యాయమం కూడా ఎంతో అవసరమని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో వ్యాయమ విద్య ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన ఒక రోజు అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు వ్యాయమం ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు క్రీడలపై ఆసక్తి కలిగేలా సౌకర్యాలతో పాటు, వ్యాయమ ఉపాధ్యాయులు పునాది లాంటి వారన్నారు. పిల్లల్లో దాగివున్న ప్రతిభను గుర్తించి వెలికి తీయాలన్నారు. ఒక్కో విద్యార్థికి ఒక్కో క్రీడపై ఆసక్తి ఉంటుందని, విద్యార్దుల ఆసక్తిని గుర్తెరిగి ఆయా క్రీడల్లో వారిని ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్దుల్లో సామర్ధ్యం గుర్తించి, వారిని తీర్చిదిద్దితే, భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. ఇట్టి బాధ్యతను వ్యాయామ ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. ఉదయం నుండి ఆరు, ఏడు గంటలపాటు చదువు చెప్పుతారని ఒక్క అరగంట మైదానానికి తీసుకొస్తే వారు మానసిక ఉల్లాసం పొందుతారని చదివింది గ్రహించగలుగుతారని ఆయన తెలిపారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ఆధునిక సౌకర్యాలతో అధునాతన మినీ స్టేడియంల నిర్మాణం చేసినట్లు, ప్రభుత్వ పాఠశాల విద్యార్దులకు వీటిని అందుబాటులో ఉంచినట్లు మినీ స్టేడియాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ దిశగా ప్రణాళిక బద్ద కార్యచరణ చేయాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏవైనా సందేహాలుంటే క్రీడా శిక్షకులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయిలో పోటీల్లో 1,2,3 స్థానాల్లో ఖమ్మం జిల్లా విద్యార్దులను నిలపాలని, దీనికి జిల్లా యంత్రాంగం నుండి పూర్తి సహకారం అందిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఇ.సోమశేఖరశర్మ, జెడ్పి సిఈవో ఎస్.వినోద్, జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి సునీల్‌రెడ్డి, కోచ్ మూర్తి, ఎండి గౌస్, అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## హోటళ్లు, రెస్టారెంట్లపై అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**నిబంధనలు పాటించని నిర్వహకులపై ఆగ్రహం**

**ఖమ్మం, జూన్ 26, ప్రభాతవార్త:**

హోటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, జిల్లా ఫుడ్ సెఫ్టీ అధికారి కిరణ్‌కుమార్‌తో కలిసి వైరా రోడ్‌లోని స్పందన ఫుడ్ పాలెస్, కోణార్క్ రెస్టారెంట్, పాతబస్టాండ్ రోడ్‌లోని శ్రీప్రియలక్ష్మి బేకరీ, జనరల్ స్టోర్స్‌లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కిచెన్, కిచెన్ పరికరాలు, సరుకులు, ఫ్రిడ్జలలో నిల్వ పదార్దాలు పరిశీలించారు. ఆహార పదార్దాల ప్యాక్‌లపై కాలపరిమితిని పరిశీలించారు. రెస్టారెంట్‌లో వాడే ప్రతి ప్యాక్‌లపై కాలపరిమితిని పరిశీలించారు. రెస్టారెంట్‌లో వాడే ప్రతి ప్యాక్‌కి తయారీ, కాలపరిమితి నమోదు ఉండాలని, కాలపరిమితి దాటిన పదార్దాలు వాడరాదని అన్నారు. కిచెన్‌లో పనిచేసే వారందరు శుభ్రంగా ఉండేలా, చేతులకు, తలకు మాస్క్‌లు ధరించేలా చూడాలన్నారు. రుచికొరకు హానికర రసాయనాలు వాడి ప్రజల ఆరోగ్యం దెబ్బతినేలా ఉంటే ఉపేక్షించేది లేదని రెస్టారెంట్ల నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వినియోగదారులకు పరిశుభ్రమైన హైజెనిక్ ఆహార పదార్దాలు అందజేయాలన్నారు. కిరాణా జనరల్ స్టోర్స్‌లో ప్రతి ప్యాకింగ్‌పై తయారు కాలపరిమితి తేదిలు, తయారీదారు, గరిష్ట అమ్మకం ధర ఉండాలన్నారు. కల్తీ వస్తువులు అమ్మరాదని, వినియోగదారులకు నష్టం కలిగించే చర్యలు చేస్తే, కఠిన చర్యలుంటాయని ఆయన అన్నారు. తహాశీల్దార్లు, హోటళ్లు, రెస్టారెంట్లు, కిరాణాషాపుల తనిఖీలు చేపడతారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం అర్బన్ తహాశీల్దార్ సిహెచ్.స్వామి, ఆర్ఐలు రమేష్,రవి అధికారులు తదితరులు ఉన్నారు.

## మత్తు వద్దు... ఆరోగ్యం ముద్దు..

**- యువత చెడు మార్గంలో కాదు ... సన్మార్గంలో నడవాలి**

**- విద్యార్థులకు పోలీసుల పిలుపు**

**కొత్తగూడెం క్రైం, జూన్ 26 - ప్రభాతవార్త:**



చెడు స్నేహాల వల్ల యువత మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారు... మత్తు వద్దు... ఆరోగ్యం ముద్దు అని... మత్తులో ఏం చేస్తున్నారో తెలియని విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయి యువత ప్రవర్తిస్తున్నారని, షీటీం ఎస్సై రమాదేవి అన్నారు. పాత కొత్తగూడెంలోని ఆనందఖని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "డ్రగ్స్‌కు నో చెప్పండి... జీవితానికి ఎస్ చెప్పండి..."అనే నినాదంలో మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి ర్యాలీ చేశారు. అనంతరం ఎస్సై రమాదేవి, హెచ్ఎం లక్ష్మీలు మాట్లాడుతూ... మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందన్నారు. యువత పదార్థాలకు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని అన్నారు. యువత విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని, గుట్కాలు, మత్తు పదార్థాలు విక్రయించే చెలామణి అయ్యే ప్రాంతాల సమాచారం తెలిసినప్పుడు పోలీసులకు తెలియజేయాలని అన్నారు. మత్తు పదార్థాలు వివిధ రూపంలో కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు చేరుతున్నాయన్నారు. డ్రగ్స్, గంజాయి, గుట్కాలు విక్రయించినా, వినియోగించినా నేరమని అన్నారు.

# ప్రాంగణ నియామకాల్లో యస్‌బిఐటి విద్యార్థుల ఎంపిక

ఖమ్మంవిద్యావిభాగం, జూన్ 26, ప్రభాతవార్త: విద్యతో పాటు ఉన్నత విలువలు కలిగి ఉండాలని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. స్థానిక యస్‌బిఐటి కళాశాలలో బుధవారం నిర్వహించిన పై ఇన్ఫోకామ్ ప్రాంగణ నియామకాల్లో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రస్తుత ఆర్థిక మాంద్యంలో కూడా ప్రాంగణ నియామకాలు చేపట్టడం వాటిలో తమ విద్యార్థులు ప్రతిభను చాటటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు వారు పనిచేసే ప్రాంతంలో విలువలతో కూడిన వ్యక్తిత్వం కలిగి ఉండాలని వారికి దిశ నిర్దేశ్యం చేశారు. ఐటి సర్వీసెస్ ఐటి ప్రొవైడర్ కంపెనీ అయిన ఇన్ఫోకామ్ సంస్థలో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగానికి జరిగిన ప్రాంగణ నియామకాలలో 185 మంది విద్యార్థులు పాల్గొనగా 68 మంది మౌకిక పరీక్షకు అర్హత సాధించారు. వీరిలో చివరి దశలో 7గురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.దాత్రి తెలిపారు. ఇవే కాకుండా గురువారం గాయంత్రి బ్యాంక్ సైతం తమ కళాశాలలో క్లర్క్, క్యాషియర్ ఉద్యోగాలకు మేనేజ్‌మెంట్ విద్యార్థులకు నియామకాలను చేపడుతున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.పై ఇన్ఫోకామ్ సంస్థకు అర్హత సాధించిన విద్యార్థులకు 3నెలల శిక్షణను ఇప్పిస్తారని ఈ సమయంలో వారికి నెలకు రూ.20,000రూపాయలు స్టైఫండ్ అందుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్‌కుమార్ తెలిపారు. శిక్షణ అనంతరం వార్షిక ఆదాయంగా 6.5లక్షల నుండి 9లక్షల వరకు అందుతుందని వారు తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే 430పైచిలుకు ఉద్యోగాలను కల్పించామని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలోపై ఇన్ఫోకామ్ హెచ్ఆర్.డైరెక్టర్ విజయ్ జైస్వాల్, హెచ్.ఆర్.మేనేజర్ పియూష్ తివారి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.కె.అమిత్ బిందాజ్, అకడమిక్ డైరెక్టర్స్,గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి.శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, డా.జె.రవీంద్రబాబు, డా.యస్.శ్రీనివాసరావు, టిపిఒ యన్.సవిత, కోఆర్డినేటర్ జి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# సైబర్ క్రైమ్ నేరస్తుడు అరెస్ట్

క్రైం ఖమ్మం, జూన్ 26, ప్రభాతవార్త: ఖమ్మం కమీషనర్ పరిధిలోని సైబర్ క్రైమ్ నేరానికి పాల్పడిన సంఘటనలో ఓ వ్యక్తిని బుధవారం అరెస్ట్ చేసిన సంఘటన ఇది. క్రైమ్ డిఎస్పీ సిహెచ్ఆర్‌వి ఫణిందర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నమ్మదగిన సమాచారం ప్రకారంఉదయం 11.30 గంటల ప్రాంతంలో కల్లూరు మండలం వెన్నవెల్లి గ్రామానికి చెందిన నేరస్తుడు వెంకట కృష్ణ అరెస్ట్ చేసి కేసుకు సంబంధించిన ప్రాపర్టీని సీజ్ చేశారు. కేసును చేదించడంలో కీలకపాత్ర పోషించడంలో క్రైమ్ డిఎస్పీతో పాటు, ఎస్సైలు పి.సంతోష్‌కుమార్, వై.వి.కృష్ణారావు,జి.రంజిత్‌కుమార్ ముఖ్యపాత్ర పోషించారు.

# పోలీస్‌శాఖలో ముగ్గురుకి పదోన్నతులు

## ఐజిపి రంగనాథ్ ఉత్తర్వులు జారీ

క్రైం ఖమ్మం, జూన్ 26, ప్రభాతవార్త: పోలీస్‌శాఖలో ముగ్గురికి పదోన్నతులు కల్పిస్తూ బుధవారం రాత్రి తెలంగాణ మల్టీజోన్ వన్ ఐజిపి అవుల వెంకట రంగనాథ్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు ఏఎస్ఐలుగా విధులు నిర్వహిస్తున్న కె.సుబ్బారావు, వి.విష్ణుమూర్తి, ఎస్.కె.అహ్మద్‌లకు పదోన్నతి లభించింది. వారిలో అహ్మద్‌కు మహబూబాబాద్ విష్ణుమూర్తి సుబ్బారావుకు ఖమ్మం పోలీస్ కమీషనర్ పరిధిలోని పోస్టింగ్‌లు కేటాయిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఒక వైపు రంగనాథ్ మల్టీజోన్ వన్ ఐజిపి నుండి చివరిసారిగా ఈ ముగ్గురికి పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఇంత గొప్ప మనసున్న అధికారి మరొకరు ఉండరని ప్రశంసించారు.

# వేపకుంట్ల దాడి ఘటనలో శిక్షించాలి

రఘునాథపాలెం, జూన్ 26, ప్రభాతవార్త: వ్యవసాయ పోలంలో ఐదు రోజుల క్రితం పనులు చేసుకుంటున్న విప్లవకుమార్ కళావతిపై దాడికి పాల్పడిన ఘటనలో నిందితులను శిక్షించాలని సిపిఐఎంఎల్‌మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని వేపకుంట్లగ్రామంలో గ్రామ పెద్దలు చెప్పిన వినకుండా గొడ్డలి గడ్డపార మారణయుదాలతో దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు.సంబంధం లేని అనవసర విషయాల్లో తలదూర్చి ప్రశాంతంగా ఉన్న గ్రామంలో ఇలాంటి దాడులకు పాల్పడిన వారిపై హత్యానేరం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటిలో సంఘటన వ్యక్తులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బాధితులను పరామర్శించిన వారిలో నాయకులు ఆవుల వెంకటేశ్వరరావు, కూరాకుల నరసయ్య, ఆవుల అశోక్, మేక రామనాథం, పుల్లయ్యబాబు, కెలోత్ లక్ష్మణ్, వీరబాబు ఉన్నారు.

# మాదకద్రవ్యాల నివారణపై అవగాహన

ఖమ్మం లీగల్, జూన్ 26, ప్రభాతవార్త: ప్రపంచమాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం ఖమ్మం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వెలుగుమట్లలో వీధి బాలల పాఠశాలలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మల్లేశ్వయిన వలరాజు మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వాడకము అక్రమ రవాణాల పట్ల న్యాయస్థానాలు, ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తాయి. కాబట్టి విద్యార్థులు తమ విలువైన జీవితాన్ని నష్టపోవద్దన్నారు. సబ్‌ఆర్‌డి ఫౌండేషన్ జిల్లా సమన్వయకర్త కె.శ్రీనివాస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు సంబంధించి ఏదైనా నేరంలో ఇరుకున్నట్లయితే విద్యార్థుల బంగారు భవిష్యత్తు పాడవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్యార్థి ఫౌండేషన్, వాలంటీర్లు రాజేష్, భాస్కర్, పాఠశాల ప్రత్యేక అధికారిని విరిత తదితరులు పాల్గొన్నారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థకు చెందిన పారా లీగల్ వాలంటీర్లు గువ్వలగూడెం జలగంనగర్ తల్లాడ సింగరాయపాలెం, పోలేపల్లి, పండితాపురం బోనకల్లు తదితర ప్రాంతాల్లోని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించటంతో పాటు విద్యార్థులచే డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు కొలిపాక నాగమణి, బానోతు సుశీల, జి.పద్మ, టి.మానస, ఎం.నాగమణి, ఎ.సత్యవతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# కరాటే నేర్చుకున్నవారు ఆత్మవిశ్వాసంతో జీవించవచ్చు

## బుడిగెం శ్రీనివాస్, డాక్టర్ సీతయ్య

## ఘనంగా ముగిసిన కరాటే ఉచిత శిక్షణ

కార్పొరేషన్, జూన్ 26, ప్రభాతవార్త: నేటి సమాజంలో ఆడపిల్లలకు ఆత్మరక్షణ కోసం మనోధైర్యాన్ని పెంపొందించు కోవడానికి శారీరక దృఢత్వం ఆపదలో తమని తాము రక్షించుకోవడానికి సెల్ఫ్ డిఫెన్స్ కరాటే నేర్చుకోవడం అత్యవసరమని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు 45వ డివిజన్ కార్పొరేటర్ బుడిగెం శ్రీనివాస్, సీనియర్ డాక్టర్ సామినేని సీతయ్య పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రాకం శ్యామ్‌బాబు, కార్యదర్శి కొండమీది వెంకట్, కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం స్థానిక ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లో గత 50రోజులుగా యూన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్‌డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సెల్ఫ్‌డిఫెన్స్ ఫర్ గర్ల్స్ పేరుతో ఉచిత కరాటే శిక్షణ సమ్మర్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ముగింపు సందర్భంగా శిక్షణ పొందిన చిన్నారులు చేసిన పలు సాహసోపేత విన్యాసాలు ముగ్గురు పిల్లలు పడుకుంటే వారిపై నుండి బైక్ ఇద్దరు ఉండి బైక్ పోనియడం ఒళ్లు గగురుపొడిచే విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయని తెలిపారు. ఆడపిల్లలపై దాడులు జరిగినప్పుడు ఎలా ఎదుర్కోవాలి, పిల్లలను ఎత్తుకెళ్లేటప్పుడు ఎలా తిప్పికొట్టాలి, యాసిడ్ దాడులు జరిగినప్పుడు ఏంచేయాలి అనే పలు అంశాలపై కరాటే కోచ్ నేర్పడం జరిగిందన్నారు. అనంతరం శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్స్ యం.బాబు, పాషా, షకీరాలతో పాటు వెంకట్, సుదర్శన్, నిరంజన్, శ్రీనివాస, దుర్గా ప్రసాద్, అంబాల వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కేంద్రం వద్ద కలకలం రేపిన పాములు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండల పరిధిలోని గంగోలు అంగన్‌వాడీ కేంద్రం వద్ద రెండు పాములు కలకలం సృష్టించాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఒక త్రాచుపాము ఒక దేవుడు పాము అంగన్‌వాడీ కేంద్రం వద్ద సంచరిస్తుండగా గ్రామస్తులు చూశారు. వెంటనే గ్రామస్తులు ఆ సర్పాలను చంపేశారు. నిత్యం అంగన్‌వాడీ కేంద్రానికి ఉదయాన్నే పిల్లలు వస్తుంటారని విషసర్పాల వల్ల వారికి ఏదైనా హాని కలిగే అవకాశం ఉన్నందున వాటిని సంహరించినట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రం 2 వద్ద సమీపంలో ముళ్ల చెట్లు మొదలు ఉండడంతో విషసర్పాలు చేరుతున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఏదైనా జరగరానిది జరిగితే తమ పిల్లలకు ప్రాణాలకు హానీ కలుగుతుందని ఆందోళన చెందుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రం సమీపంలో చుట్టూ ఉన్న పొదలను పొచ్చిచెట్లను తొలగించాలని వారు అధికారులను కోరుతున్నారు. పాములు సంచరించే పాములు సంచరించే సమయంలో పిల్లలు ఎవరు లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజంగా మార్చుకుందాం

## -ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు, సీఐ సంజీవరావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



మాదకద్రవ్యాలకు బానిస కావడం వల్ల యువత జీవితాన్ని కోల్పోతుందని,మాదకద్రవ్యాల రహిత సమాజంగా తీర్చిదిద్దడంలో అందరి సహకారం అవసరమని భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు, పట్టణ సీఐ వై.సంజీవరావు అన్నారు. బుధవారం ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. ముందుగా ర్యాలీను న్యాయమూర్తి వెంకటేశ్వర్లు, సీఐ సంజీవరావు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం అంబేద్కర్ సెంటర్ నందు వారు మాట్లాడుతూ .. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసే మాదకద్రవ్యాల రహిత సమాజంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. పిల్లలు మత్తుకు బానిస కాకుండా మొదట తల్లిదండ్రుల్లో అవగాహన రావాలని అన్నారు. పర్యవేక్షణ చేయకపోవడం వల్లే పిల్లలు చెడు వైపు చూస్తున్నారని అన్నారు. చదువుకునే యువత మత్తుకు బానిస కావద్దని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుంచి చెడు అలవాట్లకు, ఆలోచనలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలు ఆరోగ్యంపై ప్రభావం చూపించి, మనిషి ఆలోచన శక్తిని నాశనం చేస్తాయని, ఆ ప్రభావంలో మనిషి విచక్షణ కోల్పోయి పలు నేరాలకు, అసాంఘిక కార్యకలాపాలకు కారణమవుతారని తెలిపారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల జోలికి పోకుండా చదువుపై దృష్టిసారించి తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై పీ.వీ.ఎన్.రావు, ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మిల్లన్, వైస్ ప్రిన్సిపల్ భద్రయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చైతన్య, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు,న్యాయవాదులు, విద్యార్థిని, విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.